ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 18, ఆగష్టు 2025 16 పేజీలు







2వ పేజీలో...

## పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలానికి ముప్పు

పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రానిదే

-పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలం ఇవ్వాలి

-మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు..?

-రాజ్యసభ సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్

భద్రాచలం, ప్రభాతవార్త : పోలవరం ప్రాజెక్ట్ కారణంగా గోదావరి నదీ ప్రవాహం వెనక్కి రావటం వల్ల భద్రాచల పట్టణమే కాక పరిసర గ్రామాలకు ముప్పు మరింత పెరిగిందని సిపిఎం రాజ్యసభ ఫ్లోర్

# గోదావర్రీ

33.7 అడుగుల వద్ద నీటి ప్రవాహం

నేడు మధ్యాహ్నాంకు 37 చేరనున్న నీటిమట్టం

ఎగువన వర్షాలు కురిస్తే మరింత పెరిగే అవకాశం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, గోదావరి అనుబంధ నదులు అన్ని నిండి గోదావరిలో కలవడమే కాకుండా ఎగువ నుంచి వస్తున్న వరదల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం అంచెలంచెలుగా పెరుగుతుంది. గురువారం మధ్యాహ్నాం 12 గంటల సమయంలో 20.10 అడుగుల వద్దకు నీటిమట్టం చేరి 1,80,455 క్యూసెక్కుల నీటి ప్రవాహం దిగువకు పయనమవుతూ తటస్థంగా ఉండగా శనివారం రాత్రి 10 గంటలకు 30.90 అడుగులకు చేరి 4,68,793 క్యూసెక్కుల నీటి ప్రవాహం దిగువకు పయనమవుతుంది.

కాగా ఆదివారం మధ్యాహ్నాం 3 గంటలకు 33.7 అడుగులకు చేరిన నీటి ప్రవాహం సాయంత్రం 7 గంటల వరకు తటస్థంగా అదే ప్రవాహంలో దిగువకు పయనమవుతుంది. ఎగువ నుంచి వరద ఇంకా ప్రవహిస్తున్న క్రమంలో నేడు మధ్యాహ్నాంకు 37 అడుగులకు చేరే అవకాశం ఉందని,అదేవిధంగా



2 లో..



2 లో..

# కబ్జా కోరల్లో.. దళితుల స్మశానవాటిక

కష్టాల కడలిలో కన్నీళ్లే మిగులుతున్నాయంట ఆక్రందన

వందేళ్లుగా ఉన్న స్మశాన భూమిని ఆక్రమించుకున్న ప్రబుద్ధులు

అక్రమణ దారుడు ఖమ్మం పట్టణానికి చెందిన వ్యక్తికి అమ్మకం

రికార్డులను సైతం మార్చిన వైనం

ఖననం చేయాలంటే కష్టాల కడలిలో దళితులు

ఎన్నిసార్లు మొరపెట్టిన పట్టించుకోవడం లేదంటూ ఆవేదన

నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

చింతకాని, ప్రభాతవార్త

ఓ దుర్మార్గుడు గుడిని గుడిలో ఉన్న లింగాన్ని మింగిన చందంగా ఓ అక్రమార్కుడు దశాబ్దాల తరబడి ఉన్నటువంటి దళితుల స్మశాన భూమిని యమ దర్జాగా ఆక్రమించుకొని వాటిలో ఉన్న సమాధులను సైతం తొలగించి.. దానిని చదును చేసి అట్టి స్మశాన భూమిని ఖమ్మం పట్టణానికి చెందిన ఓ వ్యక్తికి అమ్మటమే కాకుండా ఏకంగా ఫెన్సింగ్ వేసుకున్న దౌర్భాగ్య దుస్థితి మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది...

వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 359/రు లో దళితులకు 30 కుంటల స్మశాన భూమి కలదు ఆ భూమిని గత వందేళ్ళ కిందటే నుంచే దళితులకు ఈ భూమిని స్మశానానికి కేటాయించారు ఆనాటి నుంచి గ్రామంలో ఉన్న దళితులు ఎవరైనా చనిపోతే ఆ స్మశాన భూమిలోనే ఖననం చేసి మరికొందరు సమాధులు కట్టించుకోవడం జరిగిందని వారు



2వ పేజీలో...

# ప్రజా పోరాట యోధుడు.. అయోధ్య

అమరజీవి కామ్రేడ్ అయోధ్య సంతాప సభలో సీపీఐ ర్త్రాఫ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

అన్ని వర్గాల పేద ప్రజల పక్షపాతి : మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

చివరి శ్వాస వరకు పోరాటం : పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17 :

ప్రజా పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బొల్లోజు అయోధ్య అని, పినపాక నియోజకవర్గం పేదల సమస్యలపై ఏన్నో పోరాటాలు నిర్వహించారని, భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు కిన్నెరా కల్యాణ మండపంలో నిర్వహించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీవైస్‌చైర్మన్ అమరజీవి కామ్రేడ్ బోల్లోజు అయోధ్య సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంతంలో అయోధ్య సేవలు ఎన్నటికీ మరిచిపోలనివని, అన్ని వర్గాల పేద ప్రజల సమస్యల పోరాటాలు నిర్వహించారన్నారు. అనేక రకాల

# గోదా"వర్రీ"

(మొదటి పేజీ తరువాయి..)

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిస్తే ఇంకా పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. దీంతో సంబంధిత అధికారులు హుటాహుటిన పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

విస్తృతంగా ముంపుకు గురయ్యే ప్రాంతాలను సందర్శించి ఆ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పుడు వరదలు ముంచుకొచ్చినా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచిస్తున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సైతం గజ ఈతగాళ్ళకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్‌డ్రిల్ ద్వారా ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు.

తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు చోట్ల రెడ్‌జోన్ ప్రకటించడంతో జిల్లా మంత్రులు భద్రాచలం వద్ద గోదావరి పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించారు.

# కబ్జా కోరల్లో దశాబ్దాల "దళితుల స్మశానవాటిక

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు ఇంతవరకు బాగానే ఉన్నా గాని స్మశానం పక్కన ఉన్నటువంటి ప్రబుద్ధులు ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులతో చేతులు కలిపి అట్టి స్మశాన భూమిలో ఉన్నటువంటి సమాధులను.. భూస్థాపితం చేసినటువంటి బొందలను పూర్తిగా తొలగించి ప్రతి సంవత్సరం వేట కొంచెం చొప్పున కలుపుకోవడం జరిగిందని వారన్నారు అలా అంతటీ తో ఆగకుండా 1960 నుంచి 2014 వరకు స్మశాన భూమిని దళితుల కుల పెద్ద అయినటువంటి దర్శ లింగయ్య పేరు మీదనే రెవెన్యూ రికార్డులోకి వస్తుంది ఆ తర్వాత 2018 వ సంవత్సరంలో సాదా బైనమ లో ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రికార్డులో కుల పెద్ద పేరు దర్శ లింగయ్య పేరును మార్చి అతని పేరు ఎక్కించుకోవడం జరిగిందన్నారు ఆయన తర్వాత ఆయన కుమారుడు ప్రస్తుతం రికార్డ్లో కొనసాగుతున్నాడని వారు అన్నారు ఇలా రికార్డులో పేరు మారిన తర్వాత ఏకంగా స్మశాన భూమిలో ఉన్న సమాధులను తొలగించి అట్టి భూమిని చదును చేసి పూర్తి స్థాయిలో సేద్యం భూమిగా మార్చుకోవటం జరిగిందన్నారు అలా మార్చిన తర్వాత ఖమ్మం పట్టణానికి చెందిన వ్యక్తికి అట్టి భూమిని అమ్మకోవటం ఫెన్సింగ్ వేయటం జరిగిందన్నారు కొనుగోలు చేసిన వ్యక్తి ఆ భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేసుకొని పూర్తిస్థాయిలో స్వాధీనంలో ఉంచుకున్నాడు దళితులు ఇదేంటి మా దళిత స్మశానాన్ని ఆక్రమించుకున్నావ్ అని అడిగితే ఇది నా భూమి ఇది నేను కొనుగోలు చేసుకున్నానని ఎట్టి పరిస్థితుల్లో మీరు నా జోలికి వస్తే ఉపేక్షించేది లేదని మీరు చేసేది ఉంటే చేసుకొండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం దళితుల్లో ఎవరైనా చనిపోతే ఖననం చేయాలంటే కష్టాల కడలిలో కన్నీళ్లే మిగులుతున్నాయని ఎక్కడ ఖననం చేయాలో అంతుపట్టని సమస్యగా మారిందని.. ఏమీ గత్యంతరం లేక రోడ్డుపక్కనే ఖననం చేసి చేతులు దులుపుకోవడం జరుగుతుందన్నారు ఇట్టి సమస్యను ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లి మొరపెట్టిన గాని కనీసం పట్టించుకున్న పాపనపోలేదన్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఆక్రమణదారుల చేతులో నుంచి దళితుల స్మశాన భూమిని దళితులకే కేటాయించి న్యాయం చేయలని దళితవాసుల ముక్తకంఠంతో కోరుతున్నారు

### విచారించి చర్యలు తీసుకుంటా తాసిల్దార్ టీ .కరుణాకర్ రెడ్డి

దశాబ్దాల తరబడి ఉన్నటువంటి దళితుల స్మశాన భూమి కబ్జాకు గురైందని తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డిని వార్త వివరణ కోరగా ఇట్టి విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి అట్టి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి తెలిపారు

# పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలానికి ముప్పు

(మొదటి పేజీ తరువాయి..)

లీడర్ జాన్ బ్రిటాస్ తెలిపారు. ఆదివారం భద్రాచలంలో విచ్చేసిన ఆయన స్థానిక సీపీయం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాన్‌బ్రిటాస్ మాట్లాడుతూ ..గోదావరి వరదలు ప్రతి ఏటా భద్రాచల పట్టణాన్ని ముంచెత్తుతున్నాయని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో రాగానే ఈ వరదల తీవ్రత పెరగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం కాపర్ డ్యాం వల్ల ప్రజలు ఇప్పటికే గృహ నష్టాలు, జీవనోపాధి తో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. పోలవరం వల్ల ఉత్పన్నమయ్యే బ్యాక్ వాటర్ ముంపు పట్టణ అభివృద్ధికి అడ్డంకి మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమస్యను కేంద్రం అత్యవసరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో భద్రాచలానికి తిరుగులేని నష్టం సంభవిస్తుందని ఆయన అన్నారు. చారిత్రిక నేపథ్యం గల భద్రాచలం శ్రీరాముని దేవాలయం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత విడాలని అన్నారు.

### -పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రానిదే

పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌గా కేంద్రం స్వయంగా గుర్తించినందున దాని ప్రభావం వల్ల కలిగే ప్రతి సమస్యకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బ్రిటాస్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ముంపు ప్రాంతాలు పెరుగుతున్నాయి. కాని పునరావాసం ఇంకా పూర్తికాలేదని, ప్రభావిత ప్రాంతాల ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యత నుంచి తప్పించుకోవడం కేంద్రానికి సాధ్యం కాదు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని గుర్తుచేశారు. ప్రాజెక్ట్ వ్యయ భారం పునరావాసం పరిహారం చెల్లింపులు రక్షణ గోడల నిర్మాణం అన్నీ కేంద్రం తీసుకోవాల్సిన చర్యలని బ్రిటాస్ స్పష్టం చేశారు.

### -పరిపాలనా సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలానికి ఇవ్వాలి

భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఇప్పటికీ వేరే మండలాల్లో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్రిటాస్ అన్నారు. రోజువారీ పనులు విద్య, వైద్యం, రవాణా వంటి అంశాల కోసం ఈ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే ఆధారపడుతున్నప్పటికీ పరిపాలనా పరంగా వెనుకబడి పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గ్రామాల విలీనం ద్వారా అభివృద్ధితో పాటు, ప్రభుత్వ పథకాలు చేరుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే 5 సెకండ్లలో ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలపవచ్చని అన్నారు. అలాగే పట్టణ విస్తరణ సహజంగా జరుగుతూ భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన గట్టిగా కోరారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన సందర్భమని అలాంటి వేదికపై ప్రధానమంత్రి ఒక్క సంస్థను మాత్రమే పొగడటం దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని బ్రిటాస్ విమర్శించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు, రైతు, కూలీలు, విద్యార్థులు, మహిళలు అందరూ ప్రాణత్యాగాలు చేశారని, అనేక విప్లవకారులు ఉరిశిక్షలు ఎదుర్కొన్నారని, అలాంటి సందర్భంలో కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను మాత్రమే ప్రస్తావించడం చరిత్రను వక్రీకరించడం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని స్వాతంత్ర దినోత్సవ వేదికపై ఇచ్చే ప్రతి మాట దేశానికి మార్గదర్శకం కావాలని కానీ అందుకు భిన్నంగా స్వాతంత్రోద్యమంతో ఏమాత్రం సంబంధంలేని, బ్రిటిష్ వారికి లొంగిపోయి క్షమాపణలు కోరిన ఆర్‌ఎస్‌ఎస్‌ను గొప్ప సంస్థగా పొగడడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బ్రిటాస్ స్పష్టం చేశారు.

### -మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు...?

భారత అమెరికా వాణిజ్య సంబంధాలపై మాట్లాడిన బ్రిటాస్ ప్రధాని మోడీపై ఎద్దేవా చేశారు. మోడీ ట్రంప్‌తో స్నేహం పెంచుకున్నానని చెబితే ఆ స్నేహం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడకపోతే దాని అర్థం ఏమిటి ఇప్పటికీ అమెరికా భారత ఉత్పత్తులపై అధిక సుంకాలు వేస్తోందని, రైతులు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు దీని వల్ల ఇబ్బందులు పడుతున్నాయని నిజమైన స్నేహం ఉంటే ఈ సుంకాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, కానీ మోడీ ట్రంప్ సంబంధం మాటలకే పరిమితమైందని అది ప్రజలకు లాభం చేకూరలేదని స్పష్టమవుతోంది అని బ్రిటాస్ వ్యాఖ్యానించారు. పోలవరం బ్యాక్ వాటర్ నుంచి భద్రాచలం రక్షణ, పునరావాస సమస్య, గ్రామాల విలీనం, స్వాతంత్ర దినోత్సవం బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు ఇలా పలు అంశాలపై జాన్ బ్రిటాస్ సమగ్రంగా స్పందించారని, ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటుందని, అందువల్ల కేంద్రం బాధ్యతగా ముందుకు రావాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ ,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం.బి నర్సా రెడ్డి, పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ కృష్ణ ,బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, ఎస్.భూపేంద్ర, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాట యోధుడు అయోధ్య

(మొదటి పేజీ తరువాయి..)

సవాళ్లను ఎదుర్కొంటూ సీపీఐ బలోపేతంకు కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయసాధన కోసం అంతా కృషి చేయాలన్నారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం పోరాటాలు చేసి వారి సమస్యలను తీర్చారని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. నిబద్ధతగల నాయకుడు, పేద ప్రజల పక్ష పాతి అని అన్నారు. చివరి శ్వాస వరకు అయోధ్య ఈ ప్రాంత అభివృద్ధి కోసం పోరాడారని, ఎంతో మంది ప్రజాప్రతినిధులను గెలిపించారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. నిరుపేదల గుండెచప్పుడు నేలకొరగడం బాధాకరమని, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఎర్రజెండా పట్టుకుని పోరాటాలు నిర్వహించారన్నారు. అందరూ అయన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అన్ని వర్గాల పేదలు మెచ్చిన, నచ్చిన నాయకుడు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. ఆయనో ఉద్యమ స్ఫూర్తి అని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేశారని జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పార్టీ పార్టీ కోసం, పేదల ప్రజల సమస్యల పరిష్కరం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. తొలుత పలు రాజకీపార్టీల నాయకులు అమరజీవి కాంమ్రేడ్ అయోధ్య చిత్రపటం వద్ద ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఎండి మౌలాన, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సరెడ్డి పుల్లారెడ్డి, డీసీసీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పోటు రంగారావు, మున్నా లక్ష్మీకుమారి, కమటం వెంకన్న, కొలేటి భవానీ శంకర్, వాసిరెడ్డి చలపతిరివు, నెల్లూరి నాగేశ్వరరావు, జక్కుల రాజబాబు, దర్గ్యాల సుధాకర్, కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, ఆర్. మధుసుదన్‌రెడ్డి, కె.నాగేశ్వరరావు, వట్టం నారాయణ దొర, జంగం మోహన్‌రావు, వై.రాంగోపాల్, కర్నె రవి, వేర్పుల సురేష్, పోశం భాస్కరావు, అన్ని మండలాల సీపీఐ పార్టీ కార్యదర్శులు, జిల్లా నాయకులు, పలు రాజకీయ పార్టీల, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నీళ్లు పెట్టుకున్న ఎమ్మెల్యే పాయం




మణుగూరు లోని కిన్నెర కళ్యాణ మండపంలో బొల్లోజు అయోధ్య సంతాప సభలో ఆదివారం పినపాక మ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కన్నీళ్లు పెట్టుకున్నారు. మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని, ఆయన మరణవార్త తనను షాక్ గురి చేసిందని, చెప్పలేని బాధ డిల్లీలో ఉన్నానని, చివరి చూపు కూడా చూడలేకపోయానని కంటతడిపెట్టారు. తనకు రాజకీయగురువు అని, ఆయన చేతుల్లో పెరిగానని, తాను ఎమ్మెల్యేగా గెలిచానంటే దానికి కారణం అయనే అని గుర్తు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ తనకు రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిందని కన్నతల్లి లాంటి పార్టీ అన్నారు. ఎదిగేందకు ఎర్ర జెండా ప్రధానం అన్నారు. ఆ స్ఫూర్తితోనే పేదలకు సేవ చేస్తున్నాని అన్నారు. ప్రజా పోరాటాల్లో ఈ ప్రాంత అభివృద్ధిలో అయోధ్య త్యాగాలు మరవలేమన్నారు. గొప్ప నాయకుడు అని, చివరి శ్వాస వరకు ఈ ప్రాంత అభివృద్ధికోసం ఎర్రజెండా పట్టుకుని పోరాడారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేశారని ఆయన లోటు ఎవరూ తీర్చలేరన్నారు. ఆయన లేరు అనే విషయాన్ని ఇంకా జీర్ణించుకోలేక పోతున్నాని ఆయన తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాలనా యంత్రాంగం...?

## దుర్గంధభూయిష్టంగా గ్రామాల్లో పారిశుధ్యం..? ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న గ్రామాదికారులు, సిబ్బంది..? జ్వరాలతో మంచం పడుతున్న కొనిజర్ల మండల ప్రజలు..డెంగ్యూ లక్షణాలతో ఒకేరోజు ఇద్దరు మృతి..ప్రజల ప్రాణాలు కాపాడాలని వేడుకోలు...

**కొణిజర్ల ఆగస్టు 17 ప్రభాత వార్త :**

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పాలనా యంత్రంగా నిద్రావస్థలోకి జారుకుని, ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని అనడంలో సందేహం లేదనిపిస్తుంది. కొణిజర్ల మండలంలో ఆయా గ్రామాల్లో పారిశుధ్యం దుర్గంధ భూయిష్టంగా మారిన దుస్థితి దాపరించిన తీరు చూస్తే అసలు గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న గ్రామాధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు వారి పనితానికి నిదర్శనంగా అద్దం పడుతుంది. కొనిజర్ల మండల పరిధిలో ఏ గ్రామంలో చూసినా పారిశుధ్యం అస్తవ్యస్తంమై దుర్గంధ భూయిష్టంగా మారిన దుస్థితి



దాపరించిన వేళ్ళ, ఎక్కడికక్కడ డ్రైనేజీలు మురుగుతో నిండి దోమలకు నిలయాలుగా మారి విజృంభిస్తూ, ప్రజలపై స్వైర విహారం చేస్తుండడంతో డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా గున్య జ్వరాలకు గురౌతూ ప్రజలు మంచం పడుతూ అల్లాడుతున్న దుస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ఆదివారం ఒక్కరోజే డెంగ్యూ లక్షణాలతో తనికెళ్ళ గ్రామానికి చెందిన తద్దె స్వాతి (వయసు 18 )యువతి చనిపోగా, గుబ్బగుర్తి గ్రామానికి చెందిన బలమాల వినయ్ వయస్సు 5 సంవత్సరాల చిన్నారి బాలుడు చనిపోవడంతో వారి వారి కుటుంబాల్లో విషాదరోధనలు వర్ణనాతీతం. కాగా రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకొనగా, ప్రజలు డెంగ్యూ జ్వరాల భయంతో గజగజలాడుతున్నారు. వాస్తవానికి వర్షాకాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం అప్రమంతంగా ఉంటూ, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపాలు తలెత్తకుండా, వ్యాధులు ప్రబలకుండా, తగిన చర్యలు తీసుకోవాల్సి బాధ్యత వారిపై ఉన్నది. కానీ ఇట్టి అధికారులు అవేవి చూసి చూడనట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నడంతో ఎక్కడికక్కడ పారిశుధ్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి దుర్గంధ భూయిష్టంగా మారిందని ప్రజలు వాపోతూ, ఇలా ఎన్ని గ్రామాల్లో ప్రజలు జ్వరాలు బారిన పడి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది, ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. మండల పరిధిలో ఒకేరోజు డెంగ్యూ లక్షణాలతో ఇద్దరు చనిపోవడంతో ఆయా గ్రామాల సిపిఎం పార్టీ శాఖ ప్రగాఢ సంతాపం తెలిపి, గ్రామాల్లో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి జ్వరంతో చనిపోయిన చిన్నారుల ప్రాణాలే నిదర్శనమని, అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని కోరినారు.

# నేడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

**చండూరు,17ఆగష్టు,ప్రభాతవార్త:**

పీడితులు,బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు,బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్. కులమత వర్గ విభేదాలులేని సమాజంకోసం దాదాపు 350ఎండ్ల కిందటే కృషి చేసిన వీరుడు పాపన్నగౌడ్.ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగదొక్కుతున్న ఆరోజుల్లో స్వీయ సైన్యంతో బహుజనుల సంక్షేమంకోసం ,బహుజనుల రాజ్య స్థాపనకోసం బాధ్యత తీసుకున్నారు.పూలేకంటే ముందు సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప విప్లవకారుడు పాపన్నగౌడ్ జాగీర్దార్ల అహంకారాన్ని సహించలేక ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారు.పాపన్నగౌడ్‌ను మరాఠా వీరుడు ఛత్రపతి జివాజీ సమకాలీకుడుగా చెబుతారు. వరంగల్ జిల్లా ఖిలాషాపూర్‌లో గౌడ కులంలో పుట్టిన పాపన్న తండ్రి చిన్నతనంలోనే చనిపోగా,తల్లి నర్సమ్మ అన్నీ తానైపెంచింది.ఆయన కల్లుగీత వృత్తిని కొనసాగిస్తూనే, యుక్తవయసులోనే భూస్వాముల,దేశ్‌ముఖ్‌ల దాష్టికాలను సహించలేక మూఢ సాంప్రదాయాలను ఎదిరించి పోరుబాట పట్టాడు.అగ్రకుల అరాచకాలను ఎదిరించడానికి బహుజనులను ఏకం చేయాలనుకుని తన స్నేహితులతో కలిసి చర్చించేవాడు.వాళ్లకు తన మార్గం భవిష్యత్తు కార్యాచరణను వివరించి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి కొల్లగొట్టిన ధనంతో తన సైన్యాన్ని విస్తరింపజేసుకున్నారు.గడీలు,కోటలపై దాడులు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో పాపన్న సైన్యం అతితక్కువ సమయంలోనే 12వేలకు చేరింది.శిక్షణ,యుద్ధ నైపుణ్యాలతో ముందుకు అడుగులువేస్తూ చిన్న చిన్న సంస్థానాలు, గడీలపై మెరుపుదాడులు చేసి ఆక్రమించుకుంటూ తన సొంత ఊరు ఖిలాషాపూర్‌ను రాజధానిగా చేసుకుని 1675లో సర్వాయిపేట కేంద్రంగా తన రాజ్యాన్ని స్థాపించి దుర్భేధ్యమైన కోటను నిర్మించారు.పలు ప్రాంతాల్లోని రాజ్యాలను గెలిచాడు.ఎత్తైన గుట్టలను రక్షణ దుర్గాలుగా చేసుకుని శత్రువుల కదలికలు కనిపెట్టేలా కోటలు నిర్మాణాలు చేశాడని చెబుతారు.స్వయం సమృద్ధికోసం ఎన్నో సంస్కరణలు చేసి వ్యవసాయ అభివృద్ధికి చెక్ డ్యాంలను నిర్మించడమే కాకుండా కుల వృత్తులను ప్రోత్సహించారు.ఎల్లమ్మ చెరువు,ఆలయం నిర్మించారు.ఓరుగల్లు,భువనగిరి కోటలను చేజిక్కించుకున్నారు.ఆయన ఒక యోధుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. సర్వాయిపేటలో ఆయన కట్టించిన కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి 4.5 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసింది.ఆయన జయంతి,వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది.పాపన్నగౌడ్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా ఉండేలా ట్యాంకుబండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నేడు సిఎం రేవంత్‌రెడ్డి,పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంతో శంకుస్థాపన చేసుకుంటూ, ప్రతి గ్రామంలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసి చరిత్ర భవిష్యత్ తరానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేస్తుంది.

# మతోన్మాదాన్ని వ్యతిరేకించాలి:బండ శ్రీశైలం

**గట్టుప్పల్,17ఆగష్టు,ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ దేశంలో మతోన్మాదాన్ని పెంచుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు,కమ్యూనిస్టు కార్యకర్తలు ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.ఆదివారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకుడు చాపల మారయ్య అధ్యక్షతన జరిగింది. సోషలిజం,సెక్యులరిజం ఆధారంగా ఏర్పడిన



రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని రుద్దే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అంతంపేట, నామాపురం,శివన్నగూడెం రహదారులు అధ్వాన్నం గా ఉన్నాయని,బిటి రోడ్ల వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్లు ళ అర్హులైన పేదలకు కాకుండా నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు జరిగాయని ఆరోపించారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటూ ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్న మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఒకే దేశం,ఒకే మతం,ఒకే భాష పేరుతో ఆర్ఎస్ఎస్ తమ సిద్ధాంతాన్ని రుద్దాలని చూస్తుందన్నారు.

## నేరాలు-దారుణాలు

### రాత్రి వేళ్లలో మేకల దొంగలతో జాగ్రత్త

**చండూరు,17ఆగష్టు,ప్రభాతవార్త:**



రాత్రివేళల్లో మేకల దొంగలు కార్లలో తిరుగుతూ ఇంటిముందు,ఇంటి పరిసర ప్రాంతాల్లో కట్టివేసిన మేకలను,గొర్రెలను దొంగిలిస్తున్నారని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చండూరు ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపారు.ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు మండల పరిధిలో కనిపిస్తే చండూరు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667736కు,ఎమర్జెన్సీ నెంబర్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

### బిజెపి కోశాధికారిగా కాసాల జనార్ధన్‌రెడ్డి

**చండూరు,17ఆగష్టు,ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ నల్లగొండ జిల్లా కార్యవర్గంలో చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కాసాల జనార్ధన్‌రెడ్డిని జిల్లా కోశాధికారిగా నియమించిన సందర్భంగా ఆదివారం ఆయన స్థానికంగా విలేకుల సమావేశంలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కోశాధికారిగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.గంగిడి మనోహర్‌రెడ్డికి,జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి,తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీఅభ్యర్థుల గెలుపుకోసం శక్తివంచనలేకుండా పని చేస్తానని,బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం దిశగా పనిచేస్తూ,నిరంతరం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని,బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని,రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

### వివాహ వేడుకకు హాజరైన కర్నాటి



**గట్టుప్పల్,17ఆగష్టు,ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మాజీ సర్పంచ్ కర్నాటి అశోక్ కుమార్తె వివాహానికి చండూరు మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంల నాయకులు,బంధుమిత్రులు, పాల్గొన్నారు.

### వెల్మకన్నెలో బీరప్ప,పెద్దమ్మ బోనాల ఉత్సవాలు

**గట్టుప్పల్,17ఆగష్టు,ప్రభాతవార్త:**



గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో బీరప్పస్వామి,పెద్దమ్మతల్లికి బోనాల జాతర భక్తి శ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గ్రామ ప్రజల తోపాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.మహిళలు సంప్రదాయ బోనాలతో ఊరేగింపుగా డప్పు వాయిద్యాలు,నృత్యాలనడుమ ఏ బీరప్ప స్వామి, పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామవా తావరణం ఉత్సాహభరితంగా మారింది.పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ,గ్రామ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని,వర్షాలు బాగా కురవాలని,పంటలు బాగుండాలని దేవతలను ప్రార్థించారు.బోనాల సందర్భంగా జానపద కళా రూపాలు,ఆటపాటల ఉత్సవం మరింత ఆకర్షణీయంగా జరిగింది.గ్రామ పెద్దలు, యువత, నిర్వహించారు.


# కంకర వేశారు... బీటీ వేయడం మరిచారు..!!

- ఈ దారుల్లో నరకం చూడాల్సిందే..!
- కంకర కుప్పలు.. బురదమయంగా రోడ్లు
- ఇబ్బందుల్లో ప్రయాణీకులు

నర్మెట, ఆగస్టు 17 ప్రభాతవార్త :



ప్రజల సమస్యలు అంటేనే అటు ప్రజాప్రతినిధులకు గానీ.. అధికారులకు పట్టదా అనే సందేహం వ్యక్తమవుతుంది... ప్రజలు నిత్యం వెళ్లే వారి రహదారుల విషయంలో ఎన్నో వ్యయప్రయసలకోర్చి వారి వారి ఇళ్లకు లేదా పట్టణాలకు వెళ్లాల్సిన దుర్భర స్థితి నెలకొంది. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజాప్రతినిధులు ఆయా మండలాల్లోని పలు గ్రామాలు తండాలకు వచ్చి ఓట్లను దండుకొని వెళ్లుతుంటారే తప్పా వారి సమస్యలపై ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా గ్రామాల్లోని తండావాసులు వారి ఆవేదన తెలిపారు. ఇక



అధికారుల మాటకు వస్తే... ఏప్రజాప్రతినిధి వస్తే ఆ నాయకుడి వెంట వస్తారే తప్పా ఏనాడూకూడా ప్రజా సమస్యలు తీర్చేందుకు తండాల వంక తొంగిచూడరనే వాదనలు కూడా ఉన్నాయి...

నర్మెట మండలంలోని పలు తండాలకు గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యాలు లేక ఇటు గిరిజనులు అటు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చిత్తడే చిత్తడి. రోడ్లన్నీ బురదమయం దీంతో వాహనాలు కదలవు... నడక నరకయాతనే.... ఇక విషపురుగులు కాటేసినా, ప్రమాదాలు సంభవించినా.... గర్భిణీలు వ్యాధిగ్రస్తులు, విషపురుగుల బారిన పడిన వ్యక్తులు ఆసుపత్రులకు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సిందే. ఇక రైతులు పండించిన తమ ధాన్యాన్ని మార్కెట్ కు తరలించాలన్నా ఆ దేవుడి మీదే భారం వేయాల్సిన పరిస్థితి. ఇక ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108 వాహనం ఆయా తండాలు, గ్రామాలకు రావడానికి సైతం ఏమాత్రం వీలు లేకపోవడంతో వారి అవస్థలు వర్ణనాతీతం. నర్మెట-జనగామ ప్రధాన రహదారి నుండి గుంటూరుపల్లి కి వెళ్లాలన్న... ఆగాపేట నుండి రత్నతండా, హనుమంతపూర్ నుండి రాళ్లబాయి తండా, కన్నెబోయినగూడెం నుండి ధరావత్తండా... మల్కపేట నుండి లుంబియాతండా, జనగామ-నర్మెట ప్రధాన రహదారి నుండి తాళ్లతండా, నర్మెట్ట మచ్చుపాడు రహదారి నుండి ఇప్పలగడ్డకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జనగామ నర్మెట ప్రధాన రహదారిలో హనుమంతపూర్ తాళ్ల తండా నుండి సమీపంలోని తండాకు సైతం కంకర పరిచి వదిలివేశారు. దీంతో రోడ్డు మరింత ప్రమాదంగా మారాయి. కాగా, ఇవన్నీ రెండు మూడు కిలోమీటర్ల లోపువే కావడం గమనార్హం. ఇప్పటికైనా మండలంలోని తండాల ప్రజలు ప్రయాణించే రహదారుల దుర్భర స్థితిని



తొలగించి వారి సమస్యలు తీర్చాలని కోరుతున్నారు.



## కోటగుళ్లలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల పూజలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి, వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.





## భారీ వర్షాల నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రమాధాలు సంభవించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. ఆదివారం మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎడ్జెర్ల చెరువు, పురుషోత్తమాయగూడెం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలన్నారు. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లరాదని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలిపేలా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివారం ఉండరాదన్నారు. అదేవిధంగా ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువుల కాపరులు అటువైపు వెళ్లరాదని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ పరిశీలనలోన ఎస్పి వెంట సీఐ రాజ్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# రైతులకు భీమా.. కొండంత ధీమా..

- రైతు కుటుంబాలకు ఆర్థిక ఆసరా
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రైతు అకాలమరణం సంభవించినప్పుడు రైతుబీమా పథకం ద్వారా ప్రభుత్వం రైతుల కుటుంబాలకు ఆర్థికసహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహజ లేదా ప్రమాదవశాత్తు మరణాలకు జీవితబీమా కవరేజీని అందించడం ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని, ఏకారణంతోనైనా రైతు చనిపోతే, నామినీకి ఎల్ఐసీ నుంచి 10రోజుల్లోగా 5లక్షలబీమా పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఒక్కో రైతు కోసం ప్రభుత్వ మే 2,271 రూపాయలను ప్రీమియంగా చెల్లించి, 5లక్షల రూపాయలను బీమాగా అందిస్తోందన్నారు. జనగామ జిల్లాలో 198072 మంది రైతులు పాసుపుస్తకాలు కలిగివున్నారని, రైతుబీమా పథకం క్రింద 127418 మంది రైతులు రిజిస్టర్ అయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా 7,240మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాగా, అందులో 4194 మంది రైతుబీమా క్రింద నమోదు చేసుకున్నారని, ఇది వరకు భీమాకోసం నమోదు చేసుకున్న రైతులుకు 91.08శాతం రెన్యూవల్ కూడా జరిగిందన్నారు. 18ఏళ్ళ నుంచి 59ఏళ్ళలోపు వయసు ఉన్న రైతులందరు ఈ పథకానికి అర్హులని, ఆధార్‌కార్డుపై నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారన్నారు. ప్రతీ ఏడాది కూడా ఆగస్టు 15నే ప్రామాణికంగా తీసుకుని పేర్లను నమోదు చేసుకుంటారని, పట్టాదారు పాస్ పుస్తకాలున్న ప్రతీరైతుకు రైతుబీమా పథకం వర్తిస్తుందన్నారు. ఎకరం భూమి ఉన్న రైతునుంచి వంద ఎకరాలున్న రైతుకు కూడా ఒకే రకమైన బీమా వర్తిస్తుందన్నారు. ఇప్పటికే ఈ



పథకంలో నమోదైనవారు నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో రైతుబీమా కింద అర్హులుగా నమోదు చేసుకునేందుకు గడువు ముగిసిందని, జూన్ 5వ తేదీవరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారిని అర్హులుగా పరిగణించారన్నారు. సీసీఎల్ఏ(భూభారతి)లో లేని భూములున్న రైతులకు బీమావర్తింపు ఉండదని, తాజా సర్క్యూలర్‌లో స్పష్టం చేశారు. ఏఈవోల వద్ద ఆయా గ్రామాల జాబితాలు ఉంటాయని, అయితే పేరునమోదు చేసుకునే రైతు స్థానికంగా ఉండాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, రైతుతోపాటు నామినీ ఆధార్‌కార్డుల నకలు ప్రతులను, నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఏఈవోలకు ఇవ్వాలని, చట్టపరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలన్నారు. కాగా, వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వారికి ఎంతో అండగా భీమా ఉపయోగపడుతుందన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ

గార్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ సూచించారు. ఆదివారం మండలంలోని రామాపురం లోలెవెల్ వంతెన, సీతంపేట పెద్దచెరువులను సందర్శించారు. గ్రామస్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలాల ప్రత్యేక అధికారులు మండలస్థాయి బృందంతో కలసి చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, బ్రిడ్జిలు తదితర అన్ని సమస్యాత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో విపత్తుల నివారణ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, బృందాలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, డాక్టర్ కిరణ్‌కుమార్, తహశీల్దారు నాగరాజు, కృష్ణవేణి, శారధ, ఎంపిడీవోలు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి సిబ్బంది ఉన్నారు.

# నేడు పాండురంగ భవజనమందిలో ఉపాలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిరం యొక్క ప్రాంగణంలో సుమారు 100 సంవత్సరాల నుండి వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి, ఇటీవల కాలంలో నిర్మించిన అమ్మవారి ఉపాలయములు శిథిలావస్థకు చేరినందున భక్త మహాశయులందరి సహాయ సహకారములతో పూర్వ ఉపాలయాల స్థానాలలో నూతనముగా పునః నిర్మించుటకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు., ఇందుకోసం ముహూర్తము సోమవారం ఉదయం 11:45 నిమిషములకు నిశ్చయించనైనది. భక్త మహాశయులందరూ ఈ మహోన్నతమైన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, శ్రీ స్వామి, అమ్మవార్లని దర్శించుకొని తమ శక్తికొలది ధన, ద్రవ్య, వస్తు, శక్తి రూపేనా సంపూర్ణ సహాయ సహకారములు అందించి శ్రీ స్వామి, అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కాగలరని ఆలయ ఈఓ, అర్చకులు వేదుల శ్రీరామచంద్రమూర్తి, మిగతా అర్చకులు, సిబ్బంది, కోరుతున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

చుంచుపల్లి, ఆగస్టు 17 - ప్రభాతవార్త:






చుంచుపల్లి మండలం, బాబుక్యాంపు సిపిఐ పార్టీ ఆఫీస్ రజబ్ అలీ భవన్‌లో తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ సహాయ కార్యదర్శి హనుమంత్ రాజ్ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగినది. 12 మంది సభ్యులతో కూడిన కమిటీలో అధ్యక్షులుగా వాసిరెడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శిగా పి. చైతన్య, ట్రెజరర్‌గా విజయ కుమార్‌ని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట శంకరయ్య, రిటర్నింగ్ ఆఫీసర్ లాయర్ లక్కినేని దుర్గారావు, అడ్హాక్ కమిటీ ఛైర్మన్ కృష్ణమూర్తి, కన్వీనర్ ఎం.సుధాకర్, కమిటీ మెంబెర్స్ శివగణేష్, స్వాతిముత్యం, ఉమా రాణి, సీనియర్ పీడీలు బట్టు ప్రేమ్ కుమార్, స్టెల్లా, వేణుగోపాల్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఎండీ. బాబ్జి, సీనియర్ క్రీడాకారులు పాల్గొనడం జరిగినది.

# జాతీయ జెండా దిమ్మెను ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం....

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 17 - ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేషగిరినగర్ గ్రామపంచాయతీలో 20 ఏళ్లుగా ఉన్న జాతీయ జెండా దిమ్మె ఆక్రమించుకొని స్థానికంగా ఉంటున్న రాజకీయ నాయకుడు ఆక్రమించుకొని ఓ ఇంటి నిర్మాణం చేస్తున్న సంఘటన చోటు చేసుకున్నందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శేషగిరి నగర్ లో గత 20 ఏళ్లుగా ఈ జెండా ఆవిష్కరణ కోసము గ్రామస్తులందరూ 200 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. అయితే గత కొన్ని ఎళ్లుగా అదే గ్రామానికి చెందిన ఓ నాయకుడు ఈ రెండు వందల గజాల స్థలాన్ని ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాన్ని చేసేందుకు ప్రయత్నాలు చేస్తూ ఇప్పుడు ఇంటి నిర్మాణం చేసేందుకు పనులు ప్రారంభించడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నంత అధికారులు ఏ కార్యక్రమాలను అరికట్టి వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నంద తండ గ్రామపంచాయతీలో వీధి కుక్కల వీరంగం

## - పట్టించుకోని గ్రామ సెక్రటరీ

చుంచుపల్లి, ఆగస్టు 17 - ప్రభాతవార్త:



చుంచుపల్లి మండలం నందా తండ గ్రామపంచాయతీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి పలుమార్లు గ్రామ సెక్రటరీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం నేను బాగానే ఉన్నా కదా కాలనీవాసులతో నాకేంటి నా నెలవారి జీతం నాకు వస్తుంది అన్న ధోరణిలో సెక్రెటరీ పనితీరు ఉంది ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో తెలియని వైనం కనీసం గ్రామ పంచాయతీలో తిరిగి ప్రజలు ఎలాంటి సమస్యలు పడుతున్నారో తెలుసుకొని దుస్థితి అంతెందుకు స్వయంగా ప్రజలే పట్టించుకోండి సెక్రెటరీ అన్న పట్టించుకోని వైనం ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి గ్రామ సమస్యలను పట్టించుకోవాలని, ఇకనైనా తగిన చర్యలు తీసుకోండి బిఆర్ఎస్ యువ నేత జయరామ్, గ్రామస్తులు కోరుతున్నారు.

# అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

## - పాల్వంచ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:






బస్టాండ్ నిర్వహణ, నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆర్టీసీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి పాల్వంచ బస్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. సౌకర్యాలు, సమస్యలను ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. కంటితుడుపు చర్యలొద్దు... ఆవరణలో నీరు నిల్వకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణీకుల నుంచి ఫిర్యాదులందితే ఆర్టీసీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులదే బాధ్యత అని గట్టిగా చెప్పారు. శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ స్థానంలో నూతన బస్టాండ్ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామనిఅన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి నిధుల మంజూరీకి ఎన్‌హెచ్ అథారిటీ, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. ఆయన వెంట పట్టణ ఎస్సై సుమన్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు...

## - కమిటీ అధ్యక్షులుగా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గా దారా రమేష్

కొత్తగూడెం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:





ప్రతీ ఏడాది కొత్తగూడెం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీని నియామకం జరిగింది. స్థానిక భజన మందిర్ సమీపంలో ఉన్న వివేకానంద హైస్కూల్ లో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా దార రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలు ఈ ఏడాది కూడా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా చేస్తామని చెప్పారు.. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, మాజీ జడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రైల్వే సాధన కమిటీ ఛైర్మన్ కొదమసింహం పాండు రంగా చార్యులు, సీనియర్ న్యాయవాది పలివెల సాంబశివరావు, జై భీమ్ రావుభారత్ పార్టీ అధ్యక్షులు ఎర్ర కామేష్, విశ్వ హిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్, శర్మ, గుమలాపురం సత్యనారాయణ, ఎం. విజయలక్ష్మి, సుజాత, యాకయ్య, భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు మెరుగు చంటి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీని కలిసిన మైనార్టీ నాయకులు

కొత్తగూడెం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లెజెండ్ మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి ని కలిసిన మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ మోస్ట్ నాయకులు భీష్ముడు పలుమార్లు ఎంపీగా ఎమ్మెల్యేగా పనిచేసిన పెద్దలు, లెజెండ్ రామసహాయం సురేందర్ రెడ్డిని రాష్ట్ర మైనార్టీ నాయకులు, ఉర్దూ ఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. నయీమ్ ఖురేషి తో పాటు మాజీ ఎంపీ కి అత్యంత సన్నిహితులు, ఖమ్మం కు చెందిన ప్రముఖులు డా. షైక్ ఖలీల్ భాయ్, డా. షైక్ ఖాదర్, షైక్ వసీం, సీనియర్ జర్నలిస్టు వహాబ్, ఉర్దూ ఘర్ కార్యదర్శి ఎండీ షరీఫ్, జమీల్ ఉన్నారు.



## పాత పాల్వంచ విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలో ఘనంగా ప్రథమ వార్షికోత్సవం, శ్రావణమాస బోనాలు

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:

మహిళలతో కలిసి బొనమెత్తుకొన్న కొత్వాపాత పాల్వంచ రజక వీధిలోని విజయశాంభవీ అమ్మవారి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ పూజలు, శ్రావణమాస బోనాలు ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా పూజారులు సతీష్ శర్మ, సంపత్ అయ్యగార్ల ఆధ్వర్యంలో అమ్మవారికి హోమం, కుంకుమ పూజలు, శ్రావణమాసపు బోనాలు నిర్వహించారు. చివరి రోజు ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



పాల్గొని, పూజలు చేశారు. మహిళలతో కలిసి కొత్వాల బొనమెత్తారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో రజక సంఘం నాయకులు నిమ్మల భద్రం, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు కందుకూరి రాము, స్థానిక మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


**- 20మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**- ప్రజా పాలనలో ప్రజల సంక్షేమమే ముఖ్యధ్యేయం: ఎమ్మెల్యే**

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 17(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూతగా అందించే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్సలు



పొంది. ఆర్థికంగా కుదేలైన నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇచ్చారు. అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా 6లక్షలు 46వేలు 5వందలు రూపాయలు విలువగల చెక్కులను. 20 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు హాస్పిటల్లో వైద్య ఖర్చులు భరించి. పొందిన చికిత్సలకు ప్రభుత్వం కొంత ఆర్థిక సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ ను అందిస్తుందని. మరి కొంతమంది నిరుపేదలకు హాస్పటల్లో అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన వైద్య చికిత్సలకు సహాయార్థంగా ప్రభుత్వం ఎల్ఓసి(లెటర్ ఆఫ్ క్రెడిట్)ను ఆయా హాస్పిటల్స్కు జారీ చేస్తూ... పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. ప్రజా పాలనలో ప్రజల సంక్షేమమే ముఖ్యధ్యేయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కట్ట శివ, పరంకుశం రాజా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:



శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా పాల్వంచ పట్టణ పరిధిలోని ఇందిరానగర్ 5వ వార్డులో 1951 సంవత్సరంలో పెద్దపాల చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం నెలరోజుల




పాటు జరిగే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు ప్రతీ ఇంటి నుంచి బోనం తయారు చేసుకొని అమ్మవారికి సమర్పించారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, పూనకాలతో, మేకపోతులతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. తమను చల్లంగా చూడాలమ్మ అంటూ వేడుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, గడ్డం భాస్కర్దాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్వీకేఎస్లో చేరికలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:

పాల్వంచలోని కేటీపీఎస్ ఏ కాలనీలో ఉన్న తెలంగాణ రాష్ట విద్యుత్ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఐఎన్టీయూసీ 327 కార్మిక సంఘం నుంచి భారీ సంఖ్యలో టీఆర్వీకేఎస్లో చేరారు. యూనియన్లో చేరిన వారికి టీఆర్వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదరనఇశ చారుగుండ్ల రమేష్ కండువాలు కప్పి కార్మిక సంఘంలోకి ఆహ్వానించారు. జాయిన్ అయిన వారికి రమేష్ మెంబర్షిప్ ఇచ్చారు. ఐఎన్టీయూసీ నుంచి బిక్షపతి, సత్తయ్య, బాబుమియా, సత్యం, హుస్సేన్, రాములు, వీరభద్రంలు యూనియన్లో చేరారు. ఈ కార్యక్రమంలో టీఆర్వీకేఎస్ శ్రీనివాస్, సందుపట్ల శ్రీనివాస్రెడ్డి, రామారావు, డి. రాంబాబు, ఎం. రాంబాబు, రవికుమార్, సుభాని, రవికుమార్ పాల్గొన్నారు.



## ఈనెల 20న మండల స్థాయి టీఎల్ఎం మేళా..

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:

ఈనెల 20వ తేదీన పాల్వంచ పట్టణ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు స్థాయిలో మండల స్థాయిలో టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళ నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ శ్రీరామ్మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్వంచలోని బొల్లూరుగూడెం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడును. ఈ మేళాకు ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి సబ్జెక్టు కు ఒక టీఎల్ఎం చొప్పున నాలుగు సబ్జెక్టు లకు నాలుగు టీఎల్ఎం మాత్రమే డిసిప్లే చేయాలని, టీచర్ తాను తయారుచేసిన బెస్ట్ టీఎల్ఎంను డిసిప్లే చేయగలరు. టీఎల్ఎం మేళా సందర్భంగా పాఠశాల మూతపడకుండా ఒక పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయులు మాత్రమే వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.




## స్వర్ణోత్సవ నిర్వహణ సన్నాహక సమావేశం

**- కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల**

**విద్యార్థుల, ఉపాధ్యాయులవిస్తృత సమావేశం...**

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పరిధి షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో త్వరలో 3నెలల్లో జరగబోయే స్వర్ణోత్సవ వేడుక సన్నాహక సమావేశంలో 15 రకాల కమిటీ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చక్రవర్తి మాట్లాడుతూ.. 1975 ఏర్పాటు అయినా గురుకుల పాఠశాలలో కిన్నెరసాని ప్రథమంఅనీ, వేల మంది ఉన్నత స్థాయి కు వెళ్లారని, ఖండాలు దాటి ఎదిగిన అందరూ హాజరైయి. కన్నతల్లి లాంటి చదివిన పాఠశాల అభివృద్ధి కోసం, గత అనుబంధం, అనుభవం పా లుపంచుకోవాలనీ కోరారు, అన్నీ రకాల కమిటీ భాద్యతతో విజయవంతం చేయాలనీ, అలాగే సమావేశం కు హాజరు అయ్యేలా గూగుల్ షిట్ లో నమోదు చేయాలనీ కోరారు. సుమారు ఈ రోజు వరకు 800మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలిపారు, గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు చనిపోయిన వారికీ మోనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు, ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల కార్యక్రమం విజయవంతం కోసం సలహాలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, సిబ్బంది పాల్గోన్నారు.

## పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

పాల్వంచ టౌన్, ఆగస్టు 17 - ప్రభాతవార్త:



కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



## రైలు ప్రయాణం సురక్షితం సుఖవంతం...

**- పునః ప్రారంభమైన నాగులవంచ రైల్వే స్టేషన్...**

**- ప్రయాణికులు ఈ స్టేషన్ సద్వినియోగం చేసుకోవాలి...**

**- హర్షం వ్యక్తం చేసిన పలు గ్రామాల ప్రజలు...**

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 17 :





రైల్లో ప్రయాణం చేయటం వల్ల సురక్షితం సుఖవంతంగా ఉంటుందని ఖమ్మం రైల్వే కమర్షియల్ సూపర్వైజర్ శ్రీనివాసులు తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ రైల్వేస్టేషన్ ను ఆదివారం పునః ప్రారంభించారు 85 ఏళ్ల చరిత్ర కలిగిన రైల్వే స్టేషన్ ఆదాయం తక్కువ ఉందన్న కారణాన్ని చూపి రైల్వే శాఖ కమర్షియల్ అధికారులు ఈ స్టేషన్ మూసి మూసివేయాలని 117 జీవోను జారీ చేశారు ఈ విషయమై గత వారం రోజులుగా వార్తాపత్రికతో పాటు స్థానికులు తీవ్ర ఆందోళన చేపట్టిన నేపథ్యంలో రైల్వే స్టేషన్ ప్రారంభిస్తూన్నట్లు... జారీ చేసిన 117 జీవోను రద్దు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు ఈ క్రమంలో ఆదివారం యధావిధిగా నాగులవంచ రైల్వే స్టేషన్ ను ప్యాసింజర్ రైలును ప్రారంభించారు స్టేషన్ పరిసర ప్రాంతాల ప్రజలు రైల్వే స్టేషన్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఆదివారం తొలిరోజే పరిసర ప్రాంతాల ప్రయాణికులు పెద్ద ఎత్తున టికెట్లు కొనుగోలు చేశారని వారు అన్నారు అలాగే ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వెళ్లేటువంటి ప్రయాణికులు తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకొని వెళ్లవలసిందిగా అభ్యర్థించారు విజయవాడ, ఎర్రుపాలెం , మధిర బోనకల్, చింతకాని, ఖమ్మం, డోర్నకల్ ,కొత్తగూడెం, కాజీపేట వంటి తదితర ప్రాంతాలకు వెళ్లేటువంటివారు తప్పనిసరిగా టికెట్లు తీసుకొని రైల్వే శాఖకు ఆదాయాన్ని పెంచి నాగులవంచ స్టేషన్ ని కాపాడుకోవాలని వారు కోరారు స్టేషన్ కొనసాగడానికి పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుంచి వచ్చి నిరసన తెలిపి స్టేషన్ యొక్క ఆవశ్యకతను మీడియా ద్వారా ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొచ్చిన పాత్రికేయులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంలో నాగులవంచ రైల్వే స్టేషన్ లో రాత్రి కరెంటు సౌకర్యం కల్పించాలని,అదే విధంగా రాత్రి 8:30 ప్యాసింజర్ ,ఉదయం 6:30 వచ్చే ప్యాసింజర్ కూడా పునర్దించాలని అంతేకాకుండా స్టేషన్ బుకింగ్ క్లర్క్ నియమించాలని కోరుతూ కమర్షియల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు ఈ ప్రారంభ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ,నాగులవంచ రామాపురం, రైల్వే కాలనీ మాజీ సర్పంచులు ఆలస్యం నాగమణి ,తొండపువేణు ,పరిటాల యాలమంద, బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి, టిఆర్ఎస్ నాయకులు వంకయాలపాటి సత్యనారాయణ ,కోపురి నవీన్ స్వేరో అధ్యక్షులు శ్యాంప్రసాద్ నాయకులు కాంపెల్లి శేషయ్య ,ఆలస్యం బసవయ్య బండి నరేష్ , తాళ్లూరి రాము , కొల్లిబాబు రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు




## బోనమెత్తిన బోనకల్ మహిళలు

**- ప్రజలందరినీ సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు**

బోనకల్, ప్రభాతవార్త:



శ్రావణ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది. గ్రామల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. బోనకల్ గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భారీగా క్యూ కడుతూ ఎంతో శ్రద్ద అసక్తుల్లతో బొడ్రాయి దేవత, తిరుపతమ్మ తల్లి, శ్రీ కృష్ణ భగవాన్ ను దర్శిస్తూ ముత్యాలమ్మ గుడికి బోనాలతో చేరుకున్నారు. అనంతరం పూనకాలు, డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఉదయం అమ్మవారికి రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. బీపీ నాయక్ తనయ ఇషిక పరమేశ్వరన్ బోనమెత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సతీ సమేతంగా నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని బీపీ నాయక్ వేడుకున్నారు.

## ఎడతెరిపి లేని వర్షాల దృష్ట్యా గిరిజన గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :




రాష్ట్రంలో భారీ వర్షాల ప్రభావం వలన రెడ్ డేంజర్ జోన్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉన్నందున అలాగే భద్రాచలం గోదావరి గంట గంటకు పెరుగుతున్నందున ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలోని గోదావరి వరదల ముంపునకు గురి అయ్యే గిరిజన గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి వరదలు ఎక్కువ శాతం ముంపునకు గురి అయ్యే మండలాలు దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, మణుగూరు, గుండాల, కామేపల్లి లోని గిరిజన గ్రామాలలో చెక్ డ్యాములు, చెరువులు,వాగులలో వర్షపు నీరు ఎక్కువగా చేరి పొంగుచున్నందున గిరిజన రైతులు ఎవరు సాహసం చేసి వాగులు దాటి తమ పొలాలకు వెళ్లకూడదని అలాగే విద్యుత్ స్తంభాలను కూడా తాకకూడదని అన్నారు. వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలలో ఉన్న ఆశ్రమ పాఠశాల పిల్లలు ఎవరు పాఠశాల దాటి బయటకు వెళ్లకుండా సంబంధిత హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలలో విషపూరితమైన క్రిమి కీటకాలు పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉన్నందున రాత్రిపూట ఎవరు బయటకు రాకుండా చూడాలని అన్నారు. పిల్లలు ఎవరు నీటితో ప్రవహిస్తున్న వాగులు, చెక్ డ్యాములు సరదాగా చూడడానికి వెళుతూ ఉంటారని వారిని వెళ్లకుండా చూడాలని అన్నారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదాలు కానీ వరదలు గ్రామాలలో పెరుగుతూ ఉంటే సంబంధి తప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్లు: కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ 08744 241950, 93929 19743 (వాట్సప్) ఐటీడీఏ భద్రాచలం కంట్రోల్ రూమ్ నెంబర్ 7995268352 సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం 08743 232444-93479 10737 (వాట్సప్) నంబర్లకు ఫోన్ ద్వారా తెలియచేయాలని ఆయన కోరారు.

## సిపిఐ పక్షాన నిలిచేందుకు సిద్ధమవ్వండి

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**

బోనకల్, ప్రభాతవార్త :

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పక్షాన బరిలో నిలిచేందుకు శ్రేణులు సిద్ధం కావాలని యంగల ఆనంద రావు కోరారు. మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో శాఖ సమావేశం గుడిద సత్యం అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానాలలో పోటీ చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. జడ్పీటీసీ స్థానానికి కలుపుకొని వెళ్లే మిత్ర పక్షానికి గెలుపు లో భాగం అవ్వాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామగ్రామానికి విస్తరించాలని కోరారు. ఎన్నో బూర్జువా పార్టీలు అధికారం లేకుంటే కనుమరుగు అయ్యాయని, అధికారం లేకున్న ప్రజలతో ఉండే పార్టీలు కమ్యూనిస్ట్ పార్టీలే నని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ మాత్రమేనని, సిపిఐ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరి పనిచేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖల ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. రాష్ట్ర మహాసభల అనంత్నర స్థానిక సంస్థల ఎన్నికల పై ఆయా గ్రామాల్లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించనున్నట్లు, శ్రేణులు కార్యోన్ముఖులు అవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి రమేష్, శాఖ కార్యదర్శి గుదిద కృష్ణ, వంగాల నరసింహ, వంగాల హనుమంతరావు, చావా గోపి, గుడిద నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు



## కరకట్టకు మరమ్మత్తులు చేసి పరిశుభ్ర పరచాలి -సిపిఎం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సిపిఎం పార్టీ శాఖ సమావేశం ఆదివారం దుమ్ముగూడెంలోని ఆ పార్టీ కార్యాలయంలో హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కమిటీ సభ్యుడు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ .. దుమ్ముగూడెం కరకట్ట డంపింగ్ యార్డ్ లాగా తయారయిందని, దీనివల్ల రైతాంగం చాలామంది ఇబ్బంది పడుతున్నారని, వెంటనే దీనిని బాగు చేయించాలని కోరారు. ఈ కరకట్ట మీదే కోళ్లు, చేపల వ్యర్థాలు మొత్తం తెచ్చిపోయటంతో వర్షాలకి అది మొత్తం కుళ్ళి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అనారోగ్యంతో ఉన్న శాఖ కార్యదర్శికు శాఖ ఆధ్వర్యంలో పదివేల రూపాయల నగదు, రెండువేల కిరాణా సామాను ఎలమంచి శీను బాబు నాయకత్వంలో అందించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు దుమ్ముగూడెం శాఖ ఎప్పుడు ముందు ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎలమంచి శ్రీనుబాబు,బైరెడ్డి సతీష్,బర్రి నరసింహారావు, ముసలి రాంబాబు, దల్లి వేణు, బాబురావు, కట్టుమూరు వేణు, కోరే రాము, రామిశెట్టి కనకరాజు సుత్తి రామకృష్ణ, వేముల వెంకటేశ్వరరావు, నూక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకై స్పాట్ కౌన్సిలింగ్

### -ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



*భద్రాచలం, ప్రభాతవార్త :*

2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో మిగిలివున్న ఖాళీలు (5వ తరగతి నుండి 9వ తరగతి వరకు) భర్తీ చేయుటకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో (బాలికలు మరియు బాలురు) 5,6,7,8,9వ తరగతులలో మిగిలివున్న ఖాళీలను సంబంధిత నియోజకవర్గంలో ఉన్న పాఠశాల వారీగా ఖాళీలను భర్తీ చేయుటకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని ఆయన అన్నారు. ఈనెల 19 నాడు బాలికలకు, 20వ తేదీ నాడు బాలురకు భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు)లో జరుగునని ఆయన అన్నారు. కావున గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను (ఎంట్రెన్స్ హాల్ టికెట్, స్టడీ, కులం, ఆదాయం, పాస్ ఫోటో4, ఆధార్ మరియు ఇతర సంస్థలలో ఎంపిక చేయబడిన పత్రం) మరియు ఒక జత జిరాక్స్ పత్రాలతో పైన తెలిపిన తేదీలలో (బాలికలు మరియు బాలురకు కేటాయించిన తేదీలలో) గిరిజన గురుకుల పాఠశాల బాలికలు భద్రాచలం నందు ఉదయం 9 గంటలకు స్పోర్ట్స్ కౌన్సిలింగ్‌కు హాజరై ప్రవేశం పొందగలరని ఆయన అన్నారు. ఈ ప్రవేశములు పొందగోరు విద్యార్థిని విద్యార్థులకు తమ యొక్క సొంత అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న పాఠశాలకు మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వబడునని, తల్లి లేదా తండ్రి లేని పిల్లలకు మరియు అంగవైకల్యం గల విద్యార్థులకు మొదట ప్రాధాన్యత ఇవ్వబడునని, కావున తమ వెంట సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన తెలుపుతూ ఇతర సమాచారం కొరకు 8500136628, 9963654844 ఫోన్ నెంబర్లను సంప్రదించి తెలుసుకోవాలని గురుకులం ఆర్‌సిఓ అరుణకుమారి కోరారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆదివారం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు ... ముందుగా





శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఏఐయుకేఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆదివారం సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వరదలకు నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం ఇవ్వాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకి మద్దతు ధర ఇవ్వాలని, పంటలన్నిటిని ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని, రైతులకు సబ్సిడీలో యూరియా తదితర పంటలకు సంబంధించిన ఎరువులు ప్రభుత్వమే పూర్తి సబ్సిడీకి ఇవ్వాలి ప్రైవేటు పెర్టిలైజర్ షాపులపై అగ్రికల్చర్ అధికారులు దాడులు చేయాలని డిమాండ్ చేశారు. లైసెన్సు లేని ఫెర్టిలైజర్ షాపుల్ని రద్దు చేయాలి రైతుల్ని మోసం చేస్తున్న పెటిలైజర్ షాపులు వడ్డీ వ్యాపారస్తులను గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేయాలని, ఒక షాపు లైసెన్సు పేరుతో రెండు మూడు షాపులు నడుపుతున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా గడ్డి మందు అమ్ముతున్న వారిని గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని కోరారు. అగ్రికల్చర్ అధికారులు ఫెర్టిలైజర్ షాపుల వారు చేస్తున్న మోసాలపై వారిపై దాడి నిర్వహించాలని, నకిలీ మందులు అమ్ముతున్న వారిని గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేయాలనే డిమాండ్‌తో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర మహాసభ పోస్టర్లును దుమ్ముగూడెం మండలం గంగారంలో రైతులతోని గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ నెల 25, 26 తేదీల్లో మహబూబాబాద్ నగర్ ప్రథమ మహాసభ జరుగుతుందని, ఈ మహాసభకు దేశంలో ఉన్న ప్రాముఖ్య రైతు సంఘాల నాయకులు ప్రముఖులు మేధావులు రాబోతున్నారని తెలియజేశారు. ఈనెల 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు రైతు మహా



ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని, ఈ భవనంగా సభకు రైతులు ప్రజలు అందరూ రావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద దుమ్ముగూడెం మండల కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో రైతుల బాధలు కష్టాలు చర్చించి వారి యొక్క డిమాండ్స్ పరిష్కారం మార్గానికి పోరాటాలు నిర్వహించాలని, ఈ మహాసభ వేదిక కాబోతుందని సాయన్న అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధర రుణమాఫీ విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. షాపులు వారు నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు రైతులపై భారమైన ధరలు వేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్న అగ్రికల్చర్ అధికారులు స్పందించే పరిస్థితి లేదని సాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీసుకున్న పురుగు మందులకి మందు కట్టలకు బారు వడ్డీ వేసి లక్ష ల రూపాయలను వసూలు చేస్తున్నారని వస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 25 26వ తేదీల్లో జరుగుతున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి మోటో అర్జున్ రమేష్, సాయి, చిన్నయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిదర్బార్ కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం హైద్రాబాద్‌కు చెందిన సువాణం మారుతీ శ్రీకాంత్‌శర్మ రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం కుటుంబసమేతంగా విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్, ప్రధానార్చకులు కోటి రామస్వరూప్ ఆచార్యులు, ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ గుంజా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాద్రి కామ్రేడ్స్ బాయ్స్ యూత్ టీం ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు భద్రాచలం ఆదర్శనగర్ మూడో లైన్ లో ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ ఉత్సవం చూపరులను ఆకట్టుకుంది. భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి తిలకించారు. కాగా గెలుపొందిన వారికి ముఖ్య అతిథులుగా భద్రాచలం సీఐ నాగరాజు, ఎస్సై స్వప్న హాజరై బహుమతులను ప్రధానం చేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*బూర్గంపహాడ్,ఆగస్టు 18, ప్రభాతవార్త:*



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల పరిధిలోని నాగినేని ప్రోలు గ్రామపంచాయతీ గొమ్మూరు కాలనీ లో కృష్ణాష్టమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు వేడుకలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఉదయం నుంచి కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత , కాలనీవాసులందరూ పాల్గొన్నారు.

# ప్రాచీన గ్రంధాలయాలను పరిరక్షించాలి

**- రాష్ట్ర గ్రంథాలయాల సంఘం ప్రధాన కార్యదర్శి చేగోని రవికుమార్**



ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 17, ప్రభాతవార్త:

తెలంగాణ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రాచీన గ్రంథాలయాలైన కుక్కునూరు, బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాచీన గ్రంథాలయాలు చరిత్ర వారసత్వ సంపద కలిగిన ఇలాంటి గ్రంథాలయాలను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ సిటీ కళాశాల లైబ్రరీ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చేగోని రవికుమార్ అన్నారు. ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాచీన గ్రంథాలయాలను సందర్శించారు. వాటిలో దేశోద్ధారక గ్రంథాలయం కుక్కునూరు 1924లోనే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఒకనాడు ఈ గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా వెలుగొంద విజయ్ కుమార్, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డాక్టర్ మాతంగి యాకుబ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోదాడ, డాక్టర్ దుర్గాప్రసాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్, డాక్టర్ మల్లేష్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం, డాక్టర్ రవి కుమార్ ప్రభుత్వ సిటీ కళాశాల హైదరాబాద్ సందర్శించటం జరిగింది. చరిత్ర వారసత్వ సంపద కలిగిన ఇలాంటి గ్రంథాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదనీ, వాటిలో దేశోద్ధారక గ్రంథాలయం కుకునూరు 1924వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా బూర్గంపాడు విష్ణువర్ధన్ ఆంధ్ర భాషా నిలయం 1925వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఒకనాడు ఈ గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా వెలుగొంది అనేక ఉద్యమాలకు నాంది పలికాయని. 1962 తర్వాత ఈ గ్రంథాలయాలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని 1982వ సంవత్సరంలో నూతన గ్రంథాలయ భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంతంలో ఉన్న యువకులకు విద్యార్థులకు ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. అయితే నేటి పాఠకులకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉన్నదని సాంకేతిక పరిజ్ఞానం జోడించి గ్రంథాలయాల సేవలను పాఠకులకు అందించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ గ్రంథాలయాలను ఉన్నతీకరించి గిరిజన ప్రాంత విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ నూతన సేవలను అందించవలసిన బృహత్తర బాధ్యత ఉన్నదని సూచించారు. ఈ సందర్శనా కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గ్రంథ పాలకుల బృందం డా.పి.విజయకుమార్ ,ఎస్.ఆర్.బి జి.ఎన్.ఆర్ కళాశాల ఖమ్మం,డా.ఎం.యాకూబ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోదాడ,డా.దుర్గాప్రసాద్ ప్రభుత్వడిగ్రీ కళాశాల హయత్ నగర్,డా.మల్లేష్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ఖమ్మం సందర్శించి వారిలో ఉన్నారు

# అసమానతలు లేని విద్య అందించడంలో ప్రభుత్వాలు విఫలం

**- పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా**



ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 17, ప్రభాతవార్త:

79 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో కుల, మత, ఆర్థిక, అసమానతలు లేని సమానత్వ విద్యను అందించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలమయ్యారని పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృద్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కంపాటి పృద్వి, ఎస్.అనిల్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధిని, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆక్షేపించారు. ఆగస్టు 15న ఢిల్లీలో నరేంద్ర మోడీ, హైదరాబాద్ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామంటూ దేశ ప్రజలకు బూటకపు మాటలు చెప్పి, మభ్యపెడుతున్నారని తెలిపారు. దేశాభివృద్ధి పట్ల ,పేద ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి విద్యార్థులందరికీ ఉచితంగా నాణ్యమైన అంతరాలు లేని సమాన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తూ, ప్రభుత్వ విద్యను భ్రష్టు పట్టించటంలో పోటీ పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా 8600 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు అనేక ఆర్థిక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం వలన విశ్వవిద్యాలయాలన్ని నేడు పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నాయన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, సహాయ కార్యదర్శులు ఎస్.సాయికుమార్, గణేష్, సురేష్, వెంకటేష్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, అంగిడి కుమార్, మునిగల శివ, అజయ్, నాగరాజు, గౌతం, అషూర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవాలి

**- ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి**



ఖమ్మం ఆగస్టు 17, ప్రభాతవార్త:

జబ్బు రాకుండా ఏ విధమైన ఆహార పదార్థాలు ఎప్పుడు ఎలా తీసుకోవాలి అనే నియమాలతో రోగ నిరోధక శక్తిని పెంచుకుంటూ మన ఆహారంలో చిన్న చిన్న మార్పులు తీసుకొని ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రముఖ నేచురపతి డాక్టర్ సింధుజ ఉరిమెళ్ళ అన్నారు. ఖమ్మం యోగ , ధ్యాన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సుకు ముందుగా కొంత యోగ టీచర్ వరలక్ష్మి స్వాగతం పలకగా వంజాకు లక్ష్మీనారాయణ రావ్ అడ్వకేట్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించడానికి పలు విధాలైన వైద్య విధానాలైన నేచురపతి, ఆక్యు ప్రెషర్, మ్యాగ్నెట్ థెరపీ, మడ్ బాత్, స్టీమ్ బాత్, సవివరముగా సబికులను ఆకట్టుకునేట్టుగా చెప్పారు. మరొక వక్త ఎండి ఆశ టీచర్ ప్రసంగిస్తూ అయ్యంగారి యోగ థెరపీ విధానాలు , మన వంటిల్లే వైద్యశాలని అమ్మే డాక్టర్ అని చెప్పారు. పంచ కోశాల గురించి, బాడీలో చక్రాలు ఏ విధంగా పనిచేస్తాయో డెమో ద్వారా వివరించారు. పీబి శ్రీరాములు అడ్వకేట్, శ్రియస్ పాలి క్లినిక్ నిర్వాహకులు స్వప్న వివిధ యోగా సెంటర్స్ నిర్వాహకులు టీచర్లు హాజరైనారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ రావు అడ్వకేట్ అధ్యక్షత వహించారు. కో కన్వీనర్ కాసిన ఆనంద ప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా సెంటర్స్ గురువులు నాగేశ్వరరావు,కోదండరాం, సీతారాములు, రమేష్, వెంకట రాములు, స్వరూప, డాక్టర్ సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు




# 58వ డివిజన్లో శెట్టి రంగారావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ పట్టాల పంపిణీ

**- పాల్గొన్న మేయర్, మార్కెట్ చైర్మన్, తుమ్మల యుగంధర్**

ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 17 ప్రభాతవార్త:



మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం నగరంలోని 58 వ డివిజన్ బిసి కాలనీ, దొరన్న కాలనీ రమణ గుట్ట ప్రాంతాల నందు 61 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తనయులురాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, తోటకూరి శివయ్య స్థానిక నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కుంచెం కుమార్, బేబీ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతర

ఖమ్మం కల్చరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త:

అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతరను ఆదివారం ముదిరాజ్ కులస్తులు జరిపారు. సుమారుగా 200 మందితో డిజె సౌండ్ , మేళ తాళాల తో , చిన్నా , పెద్ద , అనే తారతమ్యం లేకుండా నృత్యాలు చేసుకుంటూ ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో ఉన్న గంగమ్మ తల్లి కి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు . గత 4 సం నుండి పోరాడుతున్న ప్రకాష్ ముదిరాజ్ మహిళా మత్స పారిశ్రామిక సంఘం ప్రకాష్ నగర్ 28 29 డివిజన్లు, ఖమ్మం, సభ్యత్వాలు రావడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేసుకుంటూ 88 మంది మహిళా సభ్యులు నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు . ఈ సభ్యత్వం ద్వారా ప్రభుత్వ రుణాలకు , సంఘ సభ్యుల ఉపాధి కొరకు , జీవన విధానం లో మార్పు రావాలి అని , ప్రకాష్ నగర్ లో ఉన్న ముదిరాజ్ బంధువులను 28.29 డివిజన్ల అందరూ కల కలుపుకొని ఘనంగా బోనాల పండగ ను ఏర్పాటు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రకాష్ నగర్ 28 ,29 డివిజన్ల అధ్యక్షురాలు పోతుల హైమావతి , ఉపాధ్యక్షురాలు శీలం విజయలక్ష్మి , సెక్రటరీ గుండెబోయిన హైమావతి , అధ్యక్షుడు చెన్నబోయిన వెంకటేశ్వర్లు , ఉప అధ్యక్షుడు పోతుల నరసింహారావు , సెక్రటరి ఆముదాల లక్ష్మణ్ , కమిటీ నెంబర్స్ దుస్స శ్రీను , బండి కనకయ్య , గుండెబోయిన నరేష్ , నక్క లింగయ్య , గణవరపు వెంకన్న , రావుల శ్రీను , నార్ల నాగేశ్వరరావు మరియు ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు .



## వైభవంగా బోనాల పండుగ

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 17:**

బోనాలు మీకు సమర్పిస్తాం, భోగభాగ్యాలు మాకు ఇవ్వు తల్లీ.అంటూ మొక్కులు చెల్లించుకున్నారు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీవాసులు. శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఎస్సీ కాలనీవాసులు గ్రామదేవత ముత్యాలమ్మకు బోనాల వేడుకలు నిర్వహించారు. ఇళ్ల నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామ శివారు లోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు డీజేలు, డప్పుచప్పుళ్లు, ఆటపాటలతో చేరుకున్నారు. దీంతో బోనాల వేడుకలు జాతరను తలపించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎస్సీ కాలనీ లోని ఇళ్లలో బంధుమిత్రులతో సందడి నెలకొంది. ఈ



కార్యక్రమంలో గద్దల రామకృష్ణ సుంచ రామ్మూర్తి భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




## పలు కార్యక్రమాలకు హాజరైన రేగా

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 17 :**

అశ్వాపురం మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పలు కార్యక్రమాల కు హాజరైనారు.ఇటీవల పార్టీ సీనియర్ నాయకుడు జాలె రామకృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్రచికిత్స చేయించుకోవటం తో మొండికుంట లోని వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించారు,స్థానిక కె వి ఆర్ ఫంక్షన్ హాల్లో మొగిళ్ళ వెంకట రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు,అనంతరం మల్లెలమడుగు గ్రామ పంచాయితీ లో ప్రైవేటు అధ్యాపకులుగా పనిచేసిన కొండా తిరుపతయ్య అల్లుడు ఆక్సిడెంట్ లో గాయపడగా వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఈదర



సత్యనారాయణ, మొగిళ్ళ వీరారెడ్డి, చిలకా వెంకట్రామయ్య, మిట్టకంటి సురేందర్ రెడ్డి గొర్రెముచ్చు వెంకటరమణ, పాటి మన్మథ రెడ్డి, రామగిరి భాస్కర్, శివ్వారపు బాబు, కమటం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నీళ్లు పెట్టుకున్న ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17:**

మణుగూరు లోని కిన్నెర కళ్యాణ మండపంలో అమరజీవి కామ్రేడ్ బొల్లోజు అయోధ్య సంతాప సభలో ఆదివారం పినపాక మ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కన్నీళ్లు పెట్టుకున్నారు. మాజీ జడ్పీ వైస్ చైర్మన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని, ఆయన మరణవార్త తనను షాక్ గురి చేసిందని, చెప్పలేని బాధ ఢిల్లీలో ఉన్నానని, చివరి చూపు కూడా చూడలేకపోయానని కంటతడిపెట్టారు. తనకు రాజకీయగురువు అని, ఆయన చేతుల్లో పెరిగానని, తాను ఎమ్మెల్యేగా గెలివానంటే దానికి కారణం అయనే అని గుర్తు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ తనకు రాజకీయ భవిష్యత్ను ఇచ్చిందని కన్నతల్లి లాంటి పార్టీ అన్నారు. ఎదిగేందుకు ఎర్ర జెండా



ప్రధానం అన్నారు. ఆ స్ఫూర్తితోనే పేదలకు సేవ చేస్తున్నాని అన్నారు. ప్రజా పోరాటాల్లో ఈ ప్రాంత అభివృద్ధిలో అయోధ్య త్యాగాలు మరవలేమన్నారు. గొప్ప నాయకుడు అని, చివరి శ్వాస వరకు ఈ ప్రాంత అభివృద్ధికోసం ఎర్రజెండా పట్టుకుని పోరాడారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేశారని ఆయన లోటు ఎవరూ తీర్చలేరన్నారు. ఆయన లేరు అనే విషయాన్ని ఇంకా జీర్ణించుకోలేక పోతున్నాని ఆయన తెలిపారు.

## ఆక్రమణకు గురైన ఐతనకుంట

**- సీపీఎం మణుగూరు మండల కమిటీ నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17 :**

సింగరేణి సీటైప్ కాలనీ ఎదురుగా ఉన్న ఐతనకుంట ఆక్రమణకు గురైందని సింగరేణి సివిల్ కార్యాలయం ప్రహరీగోడ, అనేక గృహ సముదాయాలు కుంటను ఆక్రమించి నిర్మించుకున్నారని సీపీఎం మణుగూరు మండల సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావులు అన్నారు. ఆదివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐతనకుంట చెరువును సందర్శించి వారు పరిశీలించారు. ఐతనకుంట అలుగును సైతం ఆక్రమించారని, కుంటలో సుమారు 15వరకు ఇండ్ల నిర్మాణాలు జరగడం కారణంగా వరద ఒత్తిడికి కట్ట కూలే ప్రమాదం ఉందన్నారు. అన్నిరకాల వ్యర్థాలు చెరువులో పేరుకుపోయాయన్నారు.



మండలంలోని అధికారులు కుంటను సందర్శించి అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువును కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, బొల్లం రాజు, తొట పద్మ, పల్లపు నాగేశ్వరరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17 :**





ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీవైస్ చైర్మన్ కామ్రేడ్ బొల్లోజు అయోధ్యాచారి కుటుంబసభ్యులను ఆదివారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. తొలుత ఆయన అయోధ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ శివసైదులు, మండల, పట్టణ సీపీఐ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహకారమా... నీ సహకారమేది..?

**- యూరియా కోసం అన్నదాతల గోస**

**- రైతును పట్టించుకునే నాథుడే కరువు**

**- రైతుల తిప్పలు ప్రభుత్వం గొప్పలా**

**- కరువు లేకుండా ఎరువులు సరఫరా చేయాలి**

**- బిఆర్ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి డిమాండ్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 17:**



మండలంలో రైతులు యూరియా, డిఏపి,20 20 వంటి ఎరువులు దొరకక అన్నదాతలు గోస పడుతున్నారని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సహకార సంఘాలు సహకారం అందించలేక చేతులు ఎత్తేసినాయని, ప్రభుత్వం స్పందించి ఎరువుల కొరత తీర్చాలని నెల్లిపాక ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్,బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు పంటలకు అందించాల్సిన సమయంలో సహకార సంఘాల్లో ఎరువుల కొరత స్పష్టంగా కనిపిస్తోందని,ఇప్పుడు వర్షాలు కురుస్తున్నాయని ఈ సమయంలో ప్రత్తి,మిర్చి,వరి,మొక్కజొన్న తదితర పంటలకు పోషకాలు అందించటానికి ఎరువుల కొరత నేపథ్యంలో పంటల దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉందని,ఈ కారణంగా రైతులు తీవ్రంగా నష్ట పోతారని ఆయన అన్నారు.రైతులు యూరియా కోసం తిప్పలు పడుతుంటే ప్రజా ప్రతినిధులు,మంత్రులు ఎరువుల కొరత లేదని సప్లై బాగానే ఉందని గొప్పలు పోతూ పత్రికా ప్రకటనలు ఇస్తున్నారని,కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందన్నారు.ఎరువుల కోసం వారాల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందన్నారు.ఒక రైతు తను ఎన్ని ఎకరాలు సాగు చేసినా కానీ సొసైటీల వద్ద ఒక ఆధార్ కార్డుకి రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని,ఆ రెండు బస్తాల కోసం గంటల తరబడి పని వదులు కొని తన సీరియల్ వచ్చేదాక ఎదురు చూసి తీసుకెళ్తున్నాడని,తీసుకెళ్లిన యూరియా సరిపోక మరల మరల ఆఫీసు ల చుట్టూ తిరుగుతున్నారన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని పరిపాలించిన 10 సంవత్సరాలు యూరియా కొరత అనేదే లేదని ముందుగానే పంట సీజన్ కు ముందే ఎరువులన్నీ గోడౌన్ లకు చేరేవని,ఎక్కడా ఎప్పుడూ కూడా రైతు ఎరువుల కోసం వేచి చూడటం, క్యూ లైన్లు కట్టి సీరియల్ నెంబర్ కోసం వేచి చూడటం జరగలేదన్నారు.నెల్లిపాక ప్రాథమిక సహకార సంఘ కార్యాలయం వద్ద వున్న గోడౌన్ నిండా ఎరువులు ఉండి,మల్లెల మడుగు లో వున్న గోడౌన్ లో కూడా నిల్వ ఉండేవని,కానీ ఇప్పుడు వచ్చిన బస్తా వచ్చినట్టే అయిపోతున్నాయని,రైతులకు అందట్లేదన్నారు,ఈ ప్రభుత్వం లో రైతులకు ఏ కోశానా మేలు జరగట్లేదని యూరియా కూడా అందించలేని పరిస్థితి దాపురించిందన్నారు.తెలంగాణా రాష్ట్రం రాకముందు ఏదైతే సహకార సంఘాల వద్ద చెప్పులు లైన్లో పెట్టి సీరియల్ లో క్యూ లైన్లు కట్టారో మళ్ళీ ఆ రోజులను తీసుకొచ్చారన్నారు. తక్షణమే రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని,డిమాండ్ కు తగ్గట్టుగా సప్లై చేయాలని,,ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయంపై దృష్టి సారించాలని,లేనిచో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ ఏకంచేసి రైతు వ్యతిరేఖ విధానాలు అవలంభిస్తున్న ఈ ప్రభుత్వం పై ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## నేడు ప్రజావాణి రద్దు : కలెక్టర్

**కొత్తగూడెం, ఆగస్టు 17 – ప్రభాతవార్త:**

ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి రానున్నందున జిల్లా అధికారులందరూ అట్టి కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు పరిచినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కావున ప్రజలెవరూ ఐడిఓసి కార్యాలయమునకు రావద్దు అని కోరారు.

## రాజీవ్ నగర్‌లో ఘనంగా భోనాలు

ఇల్లందుటౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:





మండలంలోని రాజీవ్ నగర్ గ్రామంలో ఆదివారం శివసత్తువులు శ్రావణ మాస బోనాలను అమ్మ వారికి సమర్పించారు. డప్పు వాయిధ్యాలతో శివసత్తువులు బోనాలను ఎత్తుకొని డాన్స్ లు వేస్తూ అమ్మ వారి ఆలయానికి బయలుదేరారు. శివసత్తువు స్వరూప తన ఉగ్ర, విశ్వరూపాన్ని చూపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు.

## మూసి ఉన్న యోగ సెంటర్

### ఇష్టారాజ్యంగా యోగ శిక్షకులు

భీమదేవరపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్య దృష్ట్యా యోగ సెంటర్ ను ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. భారతీయ సంస్కృతిలో భాగమైన యోగ ఆసనాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యపాత్ర వహిస్తుందని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలోయోగా సెంటర్లు ఏర్పాటు చేసి ఉదయం సాయంత్రం వేళలో యోగా శిక్షకులను నియమించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో గంట చొప్పున శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించేందుకు శిక్షకులకు గౌరవ వేతనం ఇస్తూ యోగా సెంటర్ ను నిర్మించారు. యోగా సెంటర్ శిక్షకులు తమ ఇష్టారాజ్యంగా ఇష్టం వచ్చిన వేళలో వస్తూ నిత్యం యోగా సెంటర్కు వచ్చే మహిళలకు, యువకులకు, వృద్ధులకు, ప్రతిరోజు నిరాశ మిగులుతుంది. యోగ సెంటర్ చుట్టూ అపరిశుభ్రంగా ఉండడం గమనహర్హం. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని యోగా సెంటర్ ను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి అందుబాటులో ఉన్న శిక్షకులను నియమించాలని యోగ సెంటర్ కు వచ్చే ప్రజలు కోరుకుంటున్నారు

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల పరిధిలోని జేఎన్ఎస్ స్టేడియం జరిగిన హన్మకొండ జిల్లా స్థాయి అండర్ 15 ఇయర్స్ వాలీబాల్ బాల బాలికల సెలక్షన్స్ లో ఎల్కతుర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బావుపేటకు చెందిన బి.సిరి, కే.కీర్తన, బి,ఐశ్వర్య, డి. హర్షిత, ఎస్.సౌమ్య బాలుర విభాగంలో ఎం.సంతోష్, జి.రాహుల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం ఎల్.మనోహర్ నాయక్ తెలియజేశారు.వీరు ఈనెల 18వ తేదీ నుండి 19 వ తేదీ వరకు ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన క్రీడాకారులను మరియు పిఈటి సుధాకర్ ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సుజాత, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధుకర్ పి.శ్రీధర్, బి.అనిత, శారద, ప్రభ,ముకుందరెడ్డి, మోహన్ రావు ,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రాజేశ్వర చారి,సిఆర్పి రవికుమార్ అభినందించారు.

# జిల్లా ఉత్తమ సహకార అధికారిగా సర్దార్ సింగ్

- రూ.6 కోట్లతో సహకార సంఘాలలో అభివృద్ధి పనులు
- జిల్లా రైతుల సంక్షేమమే ఆయన ధ్యేయం
- పంద్రాగస్టున మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :


ములుగు జిల్లా డి సి ఓ సర్దార్ సింగ్ కు 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ అధికారి అవార్డు వరించింది. ఈ అవార్డును పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. వృత్తినే దైవంగా భావించే ఆ అధికారికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సహకార అధికారిగా విధుల్లో చేరినప్పటి నుండి ములుగు జిల్లాలో ఉన్న పిఎసిఎస్ ల పనితీరు మెరుగుపడింది. డి సి ఓ గా సర్దార్ సింగ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 12 సహకార సంఘాలలో సుమారు 6 కోట్లతో పక్కా కార్యాలయ భవనాలు, గోదాములు నిర్మించారు. మల్లంపల్లి కొత్త మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయ భవనము, 500 మెట్రిక్ టన్నుల గోదాము, వెంకటాపూర్ మండల కేంద్రంలో మూడంతస్తుల కార్యాలయ భవనము, నల్లగుంటలో 500 మెట్రిక్ టన్నుల గోదాము, ఇంచెర్లల్ కార్యాలయ భవనము, గోవిందరావుపేట మండలంలోని చల్వాయిలో 500 మెట్రిక్ టన్ల గోదాము, వస్త్రాలు 1000 మెట్రిక్ టన్నుల గోదాము, ములుగు జిల్లా కేంద్రంలో 1000 మెట్రిక్ టన్ల గోదాము, తాడ్వాయి మండలం కాటాపూర్ లో కార్యాలయ భవనము, 300 మెట్రిక్ టన్నుల గోదాము, ఎటురు నాగారము లో ఆఫీసు నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయింపు, మంగపేట మండలంలో మూడంతస్తుల బిల్డింగు, ఆఫీస్ కాంప్లెక్స్ 1000 మెట్రిక్ టన్నుల గోదాము, రాజుపేటలో ఆఫీస్ బిల్డింగు, వాజేడు లో 8 ఎకరాల ల్యాండ్ కేటాయింపు, నర్సాపూర్లో ఆఫీసు కార్యాలయం భవనం పై అంతస్తు నిర్మాణం, అలాగే ములుగు సొసైటీలో గోల్డ్ లోను, మంగపేట సొసైటీలో గోల్డ్ లోను ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక పర్సంటేజీ 12 సంఘాలకు అని 8 సంఘాలను ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గా ఏర్పాటు చేయడం జరిగింది ఒక్కొక్క సొసైటీకి ఇప్పటికే రూ. 3 లక్షలు వారి అకౌంట్లో జమ కావడం జరిగింది. అలాగే మొత్తము కేంద్ర ప్రభుత్వం నుండి మరో 30 లక్షల వరకు సొసైటీలకు లబ్ధి చేకూరనుంది. ములుగు డిసిఓ సర్దార్ సింగ్ నిత్యం విధినిర్వహణలో ఉంటూ రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తున్నారు. ప్రతి ఏటా ఖరీఫ్, రబి సీజన్లలో సీఎంఆర్ ధాన్యం విక్రయించడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాడు. రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ కలిగి ఉండాలి ములుగు..డిసిఓ ..సర్దార్ సింగ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న రైతులు ప్రతి ఒక్కరు మెంబర్షిప్ పొంది ఉండాలని ములుగు డిసిఓ సర్దార్ సింగ్ సూచించారు. రైతులు భూసారాన్ని కాపాడేందుకుగాను రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని ఆయన అన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి

ఇల్లందు, ఆగస్టు 17, ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు, టేకులపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో వస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీ సీఈఆర్ క్లబ్ ప్రక్కన నిర్మించిన మినీ స్టేడియం ప్రహరీ గోడ, లైటింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిదంగా మండలంలో రూ. 6 కోట్లతో నిర్మించనున్న మేడిగుంట రాంచంద్రపురం బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. లలితాపురం గ్రామంలో రూ.3.06 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు భోళ్ల సూర్యం, మెట్ల కృష్ణ, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, జాఫర్, కిన్నెర నర్సయ్య, సుదర్శన్ కోరి, మూతి కృష్ణ, మియా తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కోసం ఇంటర్వ్యూలు..

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త :



కారుణ్య నియామకల కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఆదివారం జీఎం కార్యాలయంలో ఇంటర్వ్యూల నిర్వహించారు. ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు జి.యం కార్యాలయం లో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎస్వో టు జిఎం రామస్వామి, కే ఓ సి ప్రాజెక్టు మేనేజర్ గోవిందరావు తెలిపారు ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఇల్లందు గెస్ట్ ఆఫీస్, కే.ఓ.సి. నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసుడలకు వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, కే.ఓ.సి.సంక్షేమ అధికారి అశోక్ క్లార్క్ అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు రంగంలో పనిచేస్తున్న అధికారుల సమస్యలు పరిష్కరించాలి

### భూపాలపల్లిలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

### నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన

భూపాలపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త

దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీ ్రపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు అన్నారు. సింగరేణి శాఖకు చెందిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని ఏరియాల ఆఫీసర్స్ ప్రతినిధులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో అసోసియేషన్ శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీ ్రపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు మాట్లాడుతూ పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పి ఆర్ పి) అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని, కోల్ ఇండియాలో ఇప్పటికే గత కొంతకాలం క్రితమే రిలేటెడ్ పే చెల్లింపులు జరిపినప్పటికీ, సింగరేణి అధికారులకు ఇలాంటివి ఇంకా చెల్లించకపోవడం విచారకరం అని అన్నారు. ఇది అధికారుల వేతనంలో ఒక భాగం కాబట్టి తక్షణమే చెల్లించాలని కోరారు. పి ఆర్ పి ప్రస్తుత పరిస్థితిపై విశ్లేశించి, త్వరితగతిన చెల్లింపులు జరిగేలా అసోసియేషన్ తగు చర్యలు తీసుకుంటుందని వివరించారు. అధికారుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల ఆఫీసర్స్, ప్రతినిధుల సూచనలు తీసుకుని నల్ల బ్యాడ్జిలు ధరించడం కొనసాగించాలని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నెల 31 వరకు నల్ల బ్యాడ్జిలు ధరించడం కొనసాగుతుందని, తరువాత కార్యాచరణను సమయాను కూలంగా తెలియజేస్తామని చెప్పారు. పై అధికారుల నుండి ఎలాంటి హామీ రాలేదు కాబట్టి, ప్రస్తుతం ఆందోళనను శాంతియుతంగా నల్ల బ్యాడ్జిలు ధరించి కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్రం లోని అన్ని సింగరేణి ప్రాంతాల ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ సింగరేణి ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిహెచ్ రాజగోపాల్, నాయకులు నజీర్, అన్ని ప్రాంతాల సింగరేణి ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 17 ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు అనుబంధగ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మూడవ మండల మహాసభ మండలంలోని వినాయకపురంజరిగింది. ఈ సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకుకనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి ఉద్యోగ భద్రతకల్పించాలని, పిఎఫ్ ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరె న్స్ సౌకర్యంకల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారికికారోబార్ బిల్‌కలెక్టర్‌గా అవకాశం ఇవ్వాలని, అర్హులకు ఇందిరమ్మఇళ్లనుమంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం22మందితో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. పంచాయతీ కార్మికుల మండలఅధ్యక్షుడిగా యాదగిరి వెంకటప్పయ్య, ప్రధాన కార్యదర్శిగా కోడిమి వినోద్,సహాయ కార్యదర్శిగా కొనకళ్ళ మహేష్‌తో పాటుమరో సహాయ కార్యదర్శిగా కుంజా బాలరాజు, ఉపాధ్యక్షులుగా సోడెం కన్నారావు, చందా రామారావు, డేరంగుల వెంకయ్య,కోశాధికారిగా వేల్పుల ముత్తారావు ఇతర కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో చిచ్చోడి విజయ్, బేతి రాజు, సీతారాములు, మడివితిరుపతిరావు, గడ్డం సురేంద్ర, యాట్ల వెంకటేశ్వరరావు, మోడియం శ్రీను,.కొర్రి మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షునిగా పుట్టపాక రాజేందర్ ఎన్నిక

దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక రాజేందర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సిఐటియు మహాసభ సమావేశం జరిగిందన్నారు. అందులో రెండో సారి ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. సిఐటియు కార్మికుల సమస్యల పరిష్కరించే విధంగా నిరంతరం పాటుపడుతానన్నారు.

# అశ్వారావుపేట వార్త

## శునకాన్ని రక్షించిన ఎస్పిసిఏ సభ్యుడు



దమ్మపేట రూరల్ ఆగస్టు 17 ప్రభాత వార్త :

వేటగాళ్లు పెట్టిన ఉచ్చులో ఒక వీధి కుక్క చిక్కుకుంది. ఉచ్చు లో చిక్కుకున్న శునకానికి నడుం చుట్టూ వైరు చుట్టుకుని గత వారం రోజులుగా నరకయాతన అనుభవిస్తుంది. విషయం గమనించిన మందల పల్లి గ్రామానికి చెందిన సిటీ కేబుల్ శ్రీనివాస్ భద్రాచలానికి చెందిన ఎస్ పి సి ఏ సభ్యుడు ఉదయ్ కుమార్ కు సమాచారం అందించారు. ఆదివారం ఉదయ్ కుమార్ మందలపల్లి గ్రామానికి చేరుకుని వర్షంలో నాలుగు గంటల పాటు శ్రమించి శునకాన్ని పట్టుకొని దాని చర్మానికి చుట్టుకున్న వైరు పశు వైద్య సిబ్బంది సహకారంతో తొలగించి చికిత్సను అందించారు. శునకాన్ని కాపాడిన ఎలిపే ఉదయ్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.

### ,,ఆర్యవైశ్య పరిచయ వేదికను విజయవంతం చేయాలి

దమ్మపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:



ఈనెల 24 ఆదివారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలోజరిగే ఆర్యవైశ్య మహాసభను విజయవంతం చేయాలని దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘనాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన ఆర్యవశ్యై సభలోపరిచయ వేదిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండలంలో ఆర్యవైశ్యులు ఈ వివాహపరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దారా ప్రసాద్, పసుమర్తి సాయిరామ్,అత్తులూరి పోసి, పసుమర్తి నాగేశ్వరావు, అత్తులూరి సతీష్, దారా శ్రీను, పసుమర్తి గుప్త, చారుగుండ్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పెండింగ్‌లో ఉంచవద్దు

దమ్మపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త:



సానుకూలంగా పరిష్కారం అయ్యే సమస్యలు పెండిరగ్‌లో ఉంచవద్దు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారంమండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతీరోజునిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలనుండి వచ్చిన పలువురు పలు సమస్యలపై ఎమ్మెల్యే జారెకు దరఖాస్తులుఅందజేశారు. దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే జారె సంబంధిత అధికారులతోవెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ్లుకార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజి ఎంపిపి రాజుగౌడ్

*మర్రిగూడ,17ఆగష్టు,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండల కేంద్రంలోని విజయగార్డెన్‌లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన అంబల్ల యమున యాదయ్యగౌడ్ దంపతుల కుమారుడు గణేష్‌కుమార్‌గౌడ్ వివాహం మర్రిగూడ గ్రామానికి చెందిన చెరుకు అలివేలు యాదయ్యగౌడ్ దంపతుల కుమార్తె కవిత ఆదివారం జరుగగా, మర్రిగూడ మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అదేవిదంగా మండలకేంద్రంలో స్థానిక భారతిగార్డెన్‌లో సంకబుడ్డి రాములమ్మ, కీ.శే. నర్సింహయాదవ్ కుమారుడు సంకబుడ్డి నాగరాజుయాదవ్ వివాహం జ్యోతితో జరిగింది. వివాహ కార్యక్రమానికి రాజుగౌడ్ స్థానిక నాయకులతో హాజరై నూతన వధువురులను ఆశీర్వాదించారు. అనంతరం లెంకలపల్లి గ్రామానికి చెందిన కాటం చంద్రమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరకు లింగంగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్, పాక్స్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, పందుల రాములుగౌడ్, కొంపల్లి నాగరాజుగౌడ్, పంతంగి లక్ష్మిపతి, రాహుల రమేష్, సుంకరి మల్లేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊర ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు

*మర్రిగూడ,17ఆగష్టు,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో ఊర ముత్యాలమ్మ బోనాల జాతర ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాంప్రదాయంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలను ఎత్తుకుని ఊరంతా ఊరేగింపు నిర్వహించగా, యువతులు నృత్యాలతో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, పూజారు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సౌఖ్య శాంతులతో, పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిం చారు. జాతర సందర్భంగా డప్పుడు వాయిద్యాలు, హరికథలు, జానపద నృత్యాలు ప్రజలను అలరించాయి. గ్రామస్తులు ఉత్సాహంగా ఈ బోనాల జాతరలో పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన బుగ్గ వాగు

**లో లెవెల్ బ్రిడ్జి 20 గ్రామాల ప్రజలు ఇబ్బందులు**

**వర్షాకాలం వచ్చిందంటే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రమాదం**

**ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని వైనం**

**ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా..?**

*కారేపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త*

కారేపల్లి మాదారం గ్రామాల మధ్య గల పేరుపల్లి గ్రామ సమీపంలో బుగ్గ వాగుపై కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన లో లెవెల్ బ్రిడ్జి తరచుగా వరద ఉధృతికి ఏర్పాటుచేసిన పిల్లర్ల చుట్టూ మట్టి కొట్టుకుపోయింది దీనికి తోడు బ్రిడ్జి పైన వేసిన స్లాబ్ రంధ్రాలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గురువారం భారీ వరదరావడంతో జిల్లా డిపిఓ డి ఎల్ పి ఓ ఎంపీడీవోలు అప్రమత్తమై రాకపోకలను నిలిపివేయడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ బాధిత కుటుంబాలను పేరుపల్లిలో హైస్కూల్ కు తరలించి పునరావాసం కల్పించారు. సంవత్సరాల తరబడి రహదారి మార్గంపై వర్షా కాలం వచ్చిందంటే బుగ్గవాగు ఉధృతితో వాహనాల రాకపోకలు నిలిచిపోవడం విదితమే. హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపినా ఎవరూ పట్టించుకోవడంతో 20 గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. ముగ్గురు జిల్లా మంత్రులు ఈ సమస్యను పరిష్కరించాలని



సంబందిత గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లిమాదారం ప్రధాన రహదారి మార్గంలో పేరుపల్లి సమీపం వద్ద బుగ్గవాగుపై లోలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసి సంవత్సరాలు దాటుతుంది. ప్రతీ ఏడాది వర్షాకాలంలో బుగ్గవాగు ఉధృతి తీవ్రంగా ఉండటంతో బ్రిడ్జిపైన 5 అడుగుల వరదనీరు ప్రవహిస్తూ ఉంటుంది. దీంతో ఈ రహదారి మార్గంలో నడిచే వాహనాల రాకపోకలు వరద ప్రవాహం తగ్గేంతవరకు నిలిచిపోతాయి. ఈ మార్గం ద్వారానే చిన్నంగలగడ్డ ఒడ్డుగూడెం, చిన్నకట్టుగూడెం, నిజాంపేట, మహబూబాబాద్, ప్రధాన రహదారి మార్గానికి వందలాదివాహనాలు ప్రతి నిత్యం తిరుగుతూ ఉంటాయి..

అదేవిధంగా ఖమ్మం మాదారం గ్రామాల మధ్య 8 ట్రిప్పులు ఆర్టీసీ బస్సు తిరుగుతూ ఉంటుంది గతంలో ఇదే మార్గంలో గుంపెళ్లగూడెం గ్రామ సమీపంలో నక్కలవర్రె వాగువద్ద ప్రమాదం జరిగి ఇరువురు మృతి చెందిన విషయం విదితమే. ఈ సంఘటన జరిగిన తరువాతనే అదికారులు అప్రమత్తమై రూ. 25లక్షలకు పైగా నిదులు మంజూరి చేయడంతో నక్కలవర్రెపై హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసారు. ప్రమాదాలు జరిగితేనే అధికారులుగానీ, రాజకీయ పార్టీలు గానీ ప్రజాప్రతినిధులు గానీ స్పందిస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నిత్యం తిరిగే వాహనదారులు వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం. గత పది రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగు పక్కనే గల డబుల్ బెడ్రూం లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతేలో లెవల్ బ్రిడ్జి ఉండటంతోబుగ్గవాగుసమీపంలోనే డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పగించారు. దీంతో ప్రతి ఏడాది సంబందిత లబ్దిదారులను సురక్షి త ప్రాంతానికి తరలించే క్రమంలో అదికారులు అప్రమత్తం అవుతారు. ఇన్ని సమస్యలు ఎదుర్కొంటున్న ఈ ప్రాంతంలో హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబందించి పలుమార్లు ఎంఎల్ఎ ప్రజాప్రతినిధులకు ఈ ప్రాంత ప్రజలు విజ్ఞాపన పత్రాలుకూడా అందజేసిన ఎవరూ పట్టించుకోలేదు.

ఇప్పటికైనా బాదిత గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లా మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లు జోక్యం చేసుకుని బ్రిడ్జినిర్మాణానికి సహకరించాలని మండల వాసులు కోరుతున్నారు




## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలను చేపట్టండి



*కామేపల్లి,ఆగష్టు 17 ప్రభాతవార్త:*

భారీ వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారి శుద్ధ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వ హించాలని,సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలను చేప ట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పొ న్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.సిపిఎం కామేపల్లి మండల కమిటీ సమా వేశం పార్టీ మండల కమిటీ సభ్యులు బా లకృష్ణ అధ్యక్షతన కామేపల్లి లో సిపిఎం కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వర రావు మాట్లాడారు.వర్షాల మూలంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తు ప నులు నిర్వహించాలని కోరారు.విష జ్వరా ల బారిన పడకుండా ప్రజలను ఎప్పటిక ప్పుడు కాపాడాలని కోరారు.వానలు,వర దల వలన నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం చర్యలను చేపట్టాలని కోరా రు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు,జిల్లా నా యకులు మెరుగు సత్యనారాయణ,కొండ బోయిన నాగేశ్వరరావు,దుగ్గి కృష్ణ,మండ ల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,మం డల నాయకులు బాదావత్ శ్రీనివాస్,కి న్నెర రామచంద్రయ్య,రాయల సత్యనారా యణ,బాన్ సింగ్,నాగభూషణ్,సత్యం,ఆర్ ఎం లక్షి ్మ,కొండలు పాల్గొన్నా రు.

## సిరిపురపు కోటయ్య కుటుంబాన్ని పరామర్శించిన గోపాల్ రెడ్డి



*కామేపల్లి,ఆగష్టు 17 ప్రభాతవార్త:*

కామేప ల్లి మండలం ముచ్చర్ల గ్రామ కాంగ్రెస్ సీని యర్ నాయకులు సిరిపరపు కోటయ్య ను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ స భ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.కోటయ్య మాతృమూర్తి ఇటీవల మరణించడంతో వారి కుటుంబా న్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,కామేపల్లి సొ సైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దొడ్డ వేణు,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరికొల్లు సైదులు,కాంగ్రెస్ నాయకులు దే వుండ్ల రామకృష్ణ,బత్తుల ఉపేందర్,ము చ్చర్ల గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ తుమ్మల యుగంధర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి, ఆగష్టు 17 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు,యువ జన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తు మ్మల యుగంధర్ కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులుమర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య,ముచ్చర్ల గ్రామ కాంగ్రెస్ నాయ కులు కోల వెంకటేశ్వర్లు,గాడి పెల్లి రవి, గాడి పెల్లి సైదులు తదితరులు పాల్గొన్నా రు.అనంతరం డాక్టర్ యుగేందర్ స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ కార్యక్ర మంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జవాన్ అనిల్ మృతికి దక్కని గౌరవం

**అనిల్ మృతి పట్ల స్పందించని రాష్ట్ర ప్రభుత్వం**

**గిరిజన నాయకులు అజ్మీరా వీరన్న**

*కారేపల్లి: ఆగష్టు 17 ప్రభాతవార్త*



సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన జవాన్ అనిల్ మృతికి సరైన గౌరవం దక్కలేదని ప్రభుత్వం స్పందించలేదని గిరిజన సంఘం నాయకులు అజ్మీర వీరన్న అన్నారు. కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా సైన్యంలో పనిచేసే విధుల నిర్వహణలో ప్రాణం కోల్పోయిన వీర జవాన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.జవాన్ అనిల్ కు గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని భార్య కూతురు 8నెలల బాబు ఉన్నట్టు తెలిపారు. తండ్రి ఒక సంవత్సరం క్రితం అనారోగ్యం కారణంగా మృత్యువాతకు గురయ్యారు. అప్పటి నుండి తల్లి, భార్య కు అన్నీ తానై చూసుకుంటున్న ఒక్కసారిగా ఆపరేషన్ లో మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందన్నారు. జవాన్ మృతి పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలామా లంబాడా అన్నీ సంఘాల ఐక్య కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు.ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని గుర్తించి పూరించాలని ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కుటుంబ పోషణకు ఐదు ఎకరాల భూమి ఇంటి స్థలం కేటాయించాలని అన్నారు.పైన తెలిపిన డిమాండ్లు ప్రభుత్వం నెరవేరని క్రమంలో నిరసన లో భాగంగా సింగరేణి మండలం ఓ రోజు బంద్ కు పిలుపునివ్వడంతోపాటు కారేపల్లి రోడ్డు లో రాస్తారోకో,సింగరేణి మండల కేంద్రం లో నిరసన దీక్షలు చేపడతామన్నారు. బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## వెంకటేశ్వరరావును పరామర్శించిన ఎమ్మెల్యే కనకయ్య



*కామేపల్లి, ఆగష్టు 17 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామా నికి చెందిన సిపిఐ పార్టీ మండల కార్య దర్శి పుచ్చకాయల వెంకటేశ్వరరావు ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివా రం పరామర్శించారు.పుచ్చకాయల వెంక టేశ్వరరావు సతీమణి గురవమ్మ ఇటీవల మరణించడంతో వెంకటేశ్వరరావును ప రామర్శించి మనోధైర్యం కల్పించారు.గుర వమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,ఏపూరి పెద్ద మల్లికార్జున రావు,నల్లమోతు రవి,పుచ్చ కాయల చిన్న వెంకటేశ్వర్లు,నల్లమోతు మురళి,పుచ్చకాయల ప్రభాకర్ రావు,నల్ల మోతు వెంకట నరసయ్య,గోసి నారాయణ రావు,పుచ్చకాయల రమేష్,వంకాయల పాటి ప్రసాద్,పుచ్చకాయల అప్పారావు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.అదేవిధంగా పుచ్చకాయల వెంకటేశ్వర రావును మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,గాడేపల్లి రవి తదితరులు కూడా పరా మర్శించారు.గురవమ్మ చిత్రపటానికి నివాళుల ర్పించారు.

# నగరం ముంపునకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక**

**వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు సమన్వయంతో పనిచేయాలి**

**భద్రకాళి బండ్,చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన**

వరంగల్ బ్యూరో, 17ఆగస్టు , ప్రభాత వార్త

వరంగల్ నగరం ముంపుకు గురికాకుండా ప్రణాళిక ప్రకారం శాశ్వత చర్యలు చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక అధికారులను ఆదేశించారు.ఆదివారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి భద్రకాళి బండ్,చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పర్యటించి సమర్థవంతంగా వరద ముంపు ను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు.భద్రకాళి చెరువు సమీపంలో ముంపు గురయ్యే ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్ తదితర లోతట్టు ప్రాంతాల్లో ముంపు గురయ్యే ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, బృందావన్ కాలనీ, సంతోషిమాత కాలనీ గురించి వివరాలు



అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి 12 మోరీల వద్ద వరద నీటి ప్రవాహం పరిశీలించి, అనంతరం చిన్న వడ్డపల్లి చెరువును పరిశీలించి కట్ట మల్లన్న చెరువు నుండి వచ్చే వరద నీటి వల్ల చిన్న వడ్డపల్లి చెరువును ముంపునకు గురయ్యే సమీప ప్రాంతాలు ఎస్ ఆర్ నగర్, సాయి గణేష్ కాలనీ, ప్రజలను సురక్షి తంగా పునరావస కేంద్రాలకు తరలించడం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక అధికారి శశాంక మాట్లాడుతూనగరం లో వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. వరద నీటి తీవ్రత, స్థాయిని అంచనా వేయాల్సిన అవసరం ఉందని, నగరం లోని లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురికాకుండా భద్రకాళి బండ్ ఇన్ లెట్ వద్ద వాస్తవ సామర్థం ఎం? ఎంత ఇన్ ఫ్లో వస్తుంది ? ఎంత ఔట్ ఫ్లో వెళుతుంది? లెవెల్స్ ఇంత ఖచ్చితం గా ఉన్నప్పటికీ ఎందుకు ఔట్ ఫ్లో వెళుతుంది? వంటి విషయాల అధ్యయనానికి ఇరిగేషన్, బల్దియా, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలు సమన్వయం తో స్ట్రీమ్ లైన్ చేసుకోవాలని సక్రమం గా లెవెల్స్ , సామర్థ్యాన్ని నిర్వహిస్తూ ఇన్ ఫ్లో ఔట్ ఫ్లో కు అనుగుణం గా భద్రకాళి నిలువ సామర్థ్యాన్ని పెంచి వరద ముంపు కు గురికాకుండా నీటిని నిలువరించేలా చర్య లు చేపట్టాలని అన్నారు. గ్రీన్ ఏరియా లోకి నీరు చేరకుండా చూడడం తో పాటు లోతట్టు ప్రాంతాలకు వరద ప్రభావితం కాకుండా చూడాలని, నీరు ప్రవహించే గరిష్ఠ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. చిన్న వడ్డేపల్లి ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే క్రమంలో కట్ట మల్లన్న చెరువు నుండి చిన్న వడ్డేపల్లి చెరువుకు నీరు చేరే క్రమంలో మధ్యలో గల లోతట్టు ప్రాంతాల్లో ప్రధాన డ్రైన్ లు, స్ట్రాం వాటర్ డ్రైన్ లు లేకపోవడం వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయని అంతే కాకుండా ఇన్ ఫ్లో వచ్చినప్పుడు గేట్ లెవెల్స్ మేంటెన్ చేస్తూ వంద ఫీట్ల రోడ్ లో ఉన్న ఎస్ ఆర్ నగర్ ప్రాంతం లో అధిక సామర్థం తో మేజర్( పెద్ద) డ్రైన్స్ నిర్మిస్తే సహజ ప్రవాహం ఎప్పటికప్పుడు వెళ్ళిపోయే అవకాశం ఉందని అన్నారు. అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తూ వర్షాకాలం నేపథ్యం లో నగరం లోని ప్రతి చెరువుకు సంబంధించి నీటి ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో కు సమాచారం ప్రతి వార్డు ను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే సమాచారం వెళ్లేల ఐ సి సి సి కు అనుసంధానం చేస్తూ వాతావరణం లో సంభవించే మార్పులను ఆలారం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ కేవలం చేయాలని వరద నీటి ప్రత్యేకాధికారి అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ రవికుమార్ వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ గోల్కొండ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ఆశ్రమంలో అస్వస్థత

కల్లూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కల్లూరు గిరిజన ఆశ్రమంలో ఆదివారం విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. కల్లూరు లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు 15 మంది అస్వస్థతకు గురయ్యారు. శనివారం సాయంత్రం ఉడికి ఉడకని అన్నం తినడంతో ఆదివారం ఉదయానికి క్రమేపి 15 మందికి వాంతులు, విరోచనాలు కావడంతో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వసతి గృహంలో బియ్యంలో తెల్ల పురుగులు ఉండటం, చేదుగా ఉండటం, రాళ్ల ముక్క పురుగులు మిరగలు వస్తున్నాయని, ఉడికి ఉడకని అన్నం, మధ్యాహ్నం వండిన కూర, సాయంత్రం భోజనంలో పెడుతున్నారని దాని వల్లనే భోజనం బాగా లేదని, మెనూ పాటించడం లేదని విద్యార్థులు తెలిపారు. అదే విధంగా ఆవరణలో ఉన్న మరుగుదొడ్ల శుభ్రంగా ఉంచడం లేదని పారిశుద్ధం పాటించడం లేదని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని విజయలక్ష్మి సహాయక అధికారిని భారతి తహశీల్దార్ పులి సాంబశివుడు, మండల విద్యాశాఖ అధికారి నివేదిత కి విద్యార్థులు ముఖాముఖి తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది బెదిరిస్తున్నారని విద్యార్థినిలు తెలిపారు. మా పిల్లలను ఆవరణలో తల్లిదండ్రులకు బయట వచ్చే వారికి ఏమి చెప్పవద్దని బెదిరిస్తున్నారని తల్లిదండ్రులైన సవరపు శైలజ, అజ్మీర్ సక్కు తదితర తల్లిదండ్రులు తెలుపుతున్నారు. తరచూ మెనూ పాటించకపోవడం వలన ఉడికి ఉడకని అన్న వలన విద్యార్థులు సంఖ్య ఆశ్రమంలో పడిపోతుందని మెనుపై పూర్తిగా నమ్మకం పోయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు తెలుపుతున్నారు. మెనూ పాటించకపోవడం, చాలీచాలని భోజనం, ఉడికి ఉడకని భోజనం తరచూ జరగడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు విద్యార్థినీలకు నమ్మకం పోయి వారు ఇంటి బాట పడుతున్నారు. వంట మనిషిని వెంటనే మార్చాలని విద్యార్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా నాణ్యమైన మెనూ విద్యార్థులకు క్రమశిక్షణ పద్ధతిలో ఉత్తమ విద్యా బోధన అందించేందుకు కృషి చేస్తున్నామని ఎలాంటి పొరపాట్లు లేకుండా మెనూ పాటిస్తామని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని విజయలక్ష్మి తెలిపారు. ఇట్టి సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియపరచి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె వివరించారు.



## కార్లకు బ్లూ ఫిల్మ్ తొలగించాలి

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత**

వరంగల్ క్రైం ఆగస్టు17 ప్రభాతవార్త

వాహనాలు నడిపే క్రమంలో యజమానులు మోటార్ వెహికల్ చట్టం ప్రకారం నియమాలు పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. సుజాత అన్నారు. ఆదివారం నగరంలో రెగ్యులర్ చెకింగ్ లో భాగంగా ఖమ్మం చింతల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నర్సంపేట రహదారి వద్ద ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రయివేట్ కార్లకు ఉన్న బ్లూ ఫిల్మ్ ను తొలగించి మోటార్ వెహికల్ చట్టం ప్రకారం దస్తావేజులు అన్ని సరిగా అందుబాటులో ఉంచుకోవాలని వాహనాదారులకు చెప్పారు. నియమాలకు విరుద్ధంగా బ్లూ ఫిల్మ్ అధిక లోడు లాంటివి చేపట్టకూడదని, సీట్ బెల్ట్, నంబర్ ప్లేట్ ఇన్సూరెన్సు పొల్యూషన్ రోడ్ సేఫ్టీ పాటించాలని సూచించారు. లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## సిద్ధాంతం కోసం పోరాడిన ముద్దం శ్రీనివాస్ రెడ్డి

తొర్రూరు ఆగస్టు 17 ప్రభాతవార్త



నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాప కుడు, అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో నిర్వహించారు. అనంతరం గోశాల షెడ్డు నిర్మాణానికి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గం లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు.అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను,ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఓమ బిక్షపతి, బొల్లం అశోక్, ఎండి యాకూబ్,గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, ఎల్లయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## వినాయక చవితి భద్రత ఏర్పాట్లపై నేడు సమావేశం

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 17 - ప్రభాతవార్త:

వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలో భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, శుభ్రత, పవర్, లైటింగ్, శబ్ద కాలుష్యం, ఇతర ఏర్పాట్లపై చర్చించేందుకు సోమవారం సాయంత్రం 4 గంటలకు టూటౌన్ పోలీస్ స్టేషన్లో మీటింగ్ నిర్వహించనున్నట్లు సీఐ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. మంటప నిర్వాహకులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

## భక్తాంజనేయ ఆలయంలో ఏకాహం

–24గంటల అఖండ భగవన్నామస్మరణ

కాటారం, ఆగస్టు 17, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ దేవాలయంలో ఏకాహం 24గంటల అఖండ భగవన్నామస్మరణ కార్యక్రమాన్ని నియమనిష్టలతో నిర్వహించారు. శ్రావణం మాసం సందర్భంగా అనాదిగా వస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమం ఏకాహం 24గంటల అఖండ భగవన్నామస్మరణ కార్యక్రమంను శ్రావణ బహుళాష్టమి శ్రీకృష్ణ జన్మాష్టమిన శనివారం ఉదయం 9:30కు ప్రారంభించి ఆదివారం ఉదయం 9:30 వరకు ఆధ్యాత్మిక వాతావరణంలో భగవన్నాస్మరణ చేస్తూ చక్కని మాధుర్య ప్రదమైన భక్తి కీర్తనలతో భక్తాంజనేయ స్వామి వారికి భక్త బృందం వైభవోపేతంగా స్వరాభిషేకం నిర్వహించారు. సత్ భగవత్ కార్యక్రమం ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, కొట్టె జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి గారెపల్లి, పరిసర ప్రాంతాల భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఏకాహం కార్యక్రమం అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో భక్తాంజనేయ భజన మండలి అధ్యక్షులు గొరోజు శ్రీనివాస్, గొరోజు సంతోష్, పుల్లూరి నాగేశ్వర్ రావు, బొల్లం సతీష్, జంబోజు రాజు, ఇప్ప శశి పటేల్, దేవు నాయక్, కంసోజు చందు, చందా భాస్కర్, తోట శ్రావణ్, భీమల మల్లయ్య, గొరోజు రోషయ్య, మాచర్ల మల్లేష్, అడువాల సమ్మయ్య, నారాయణ, చిన్న సమ్మయ్య, మంత్రి ప్రభాకర్, మద్ది నితీష్, అల్లాడి చంద్రమౌళి, అక్కపాక వెంకటేష్‌లతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు అవినాష్, భక్తులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుతో అధిక లాభాలు

నరసింహుల పేట.,ఆగస్టు 17,ప్రభాత వార్త



కూరగాయల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరి అన్న రైతులకు సూచించారు. ఆదివారం మండలంలోని జయపురం గ్రామంలో కూరగాయల సాగు పంటల తోటలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో కూరగాయలు పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో కూరగాయల సాగు చేసే రైతు మందుల యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మాయమైన రోడ్లు పట్టించుకోని అధికారులు

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 17



మండలం పరిధిలోని రోడ్లు అధ్వాన్నంగా మారాయని తెలపడానికి ఇది ఒక ఘటన మండల కేంద్రం నుండి తొర్రూరు వైపు వెళ్తున్న రహదారి గుంతల మయం కావడంతో లోడుతో వెళ్తున్న గ్రానైట్ లారీ గుంతను తప్పించబోయి చెలుకలో పడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వాహనదారులకు ప్రజల ప్రాణాలకు ఏమీ జరగక ముందే స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## నేలకొండపల్లిలో ఘనంగా బోనాల ఊరేగింపు



నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త

:శ్రావణమాసం ను పురస్కరించుకొని ఆదివారం నేలకొండపల్లి నందు పెద్దమ్మతల్లి, ముత్యాలమ్మ తల్లికి బోనాలు వైభవంగా నిర్వహించారు. కుండలను పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా బ్యాండు మేళాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. యువకుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## . 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరి



నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:

మంగాపురంతండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు ఆదివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్ , కొడాలి గోవిందరావు, కోటేశ్వరరావు, బాలాజీ, సీత్యా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం

నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త



:నేలకొండపల్లి మాజీ ఎంపీటీసీ మెంబర్ , కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలకల సీతారావమ్మ, రాములు దంపతుల కుమారుడి వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లిలోని వ్యవసాయ మార్కెట్ నందు నూతన వధూవరులు రాజేష్, శ్రావణి లను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు, మండల బిఆర్ఎస్ నాయకులు కోటి సైదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

మహదేవపూర్, ఆగస్టు 17, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని సూరారాం అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ సిబ్బందితో కలిసి సూరారం అటవీ ప్రాంతంలో గాలించినట్లు తెలిపారు. దీంతో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించినట్లు తెలిపారు. పోలీసులను చూసి పారిపోతున్న తరుణంలో ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ.4,430/–, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త :

నేలకొండపల్లి గ్రామం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ ఎంపీటీసీ మెంబర్ చిలకల సీతారావమ్మ, రాములు దంపతుల కుమారుడు వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతన వధూవరులు రాజేష్, శ్రావణి లను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై పట్టు వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్ , బొడ్డు బొందయ్య, కొడాలి గోవిందరావు, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, చిట్టెంశెట్టి వెంకటేష్, కైలాసపు వెంకటేష్, గుడిపాటి ముక్కంటి, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా తెల్లగొర్ల

నేలకొండపల్లి, ఆగస్టు 17 ప్రభాతవార్త:



జిల్లా కళాకారుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా చెరువుమాదారం గ్రామానికి చెందిన తెల్లగొర్ల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీసత్యసాయిబాబా ధ్యాన మందిరం నందు ఖమ్మం జిల్లా స్థాయిలో కళాకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కళాకారుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఉపాధ్యక్షులుగా కొమ్ము రాము, తమ్మిశెట్టి మమత, నంద్యాల వీరభద్రం, కోయ వెంకటనారాయణ, కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులుగా వద్దే జగన్ మోహన్ రావు, బొడ్డు బొందయ్య, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, తేజావత్ శివాజీ, బట్టపోతుల ప్రకాశం, సహాయ కార్యదర్శులుగా షేక్ .ప్రకృతి వాసుదేవ్ , తేజావత్ బిక్షం, కార్యవర్గ సభ్యులుగా తేజావత్ బోడి, గోరంట్ల శ్రీను, మేకల వెంకటేశ్వర్లు, కల్లూరు వెంకటాచారి, నెమలికొండ వెంకటబాబు, తుమ్మలపల్లి అచ్చయ్య, గౌరవ సలహాదారులుగా కన్నెకంటి అంజయ్య, ఏపూరి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా చిలకపత్తిని వీరబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తునికిపాటి లక్ష్మాచారి, సభ్యులు మొక్క సత్యనారాయణ, బాణోత్ పకీరమ్మ, గుమ్మ సీతమ్మ, కోయ వెంకటనారాయణ, టి.శ్రీనివాసరావు, రామ్ లాల్, తెగుళ్ళ ఈశ్వరమ్మ, వద్దె రామారావు, దిగుళ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో దశాబ్దాల "దళితుల" స్మశానం...

- కష్టాల కడలిలో కన్నీళ్లే మిగులుతున్నాయంట ఆక్రందన...
- వందేళ్లుగా ఉన్న స్మశాన భూమిని ఆక్రమించుకున్న ప్రబుద్ధులు...
- అక్రమణ దారుడు ఖమ్మం పట్టణానికి చెందిన వ్యక్తికి అమ్మకం....
- రికార్డులను సైతం మార్చిన వైనం...
- ఖననం చేయాలంటే కష్టాల కడలిలో దళితులు...
- ఎన్నిసార్లు మొరపెట్టిన పట్టించుకోవడం లేదంటూ ఆవేదన...
- నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు...



**చింతకానీ ప్రభాతవార్త ఆగస్టు 17:** ఓ దుర్మార్గుడు గుడిని గుడిలో ఉన్న లింగాన్ని మింగిన చందంగా ఓ అక్రమార్కుడు దశాబ్దాల తరబడి ఉన్నటువంటి దళితుల స్మశాన భూమిని యమ దర్జాగా ఆక్రమించుకొని వాటిలో ఉన్న సమాధులను సైతం తొలగించి.. దానిని చదును చేసి అట్టి స్మశాన భూమిని ఖమ్మం పట్టణానికి చెందిన ఓ వ్యక్తికి అమ్ముటమే కాకుండా ఏకంగా ఫెన్సింగ్ వేసుకున్న దౌర్భాగ్య దుస్థితి మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 359/రు లో దళితులకు 30 కుంటల స్మశాన భూమి కలదు ఆ భూమిని గత వందేళ్ళ కిందటే నుంచే దళితులకు ఈ భూమిని స్మశానానికి కేటాయించారు ఆనాటి నుంచి గ్రామంలో ఉన్న దళితులు ఎవరైనా చనిపోతే ఆ స్మశాన భూమిలోనే ఖననం చేసి మరికొందరు సమాధులు కట్టించుకోవడం జరిగిందని వారు తెలిపారు ఇంతవరకు బాగానే ఉన్నా గాని స్మశానం పక్కన ఉన్నటువంటి ప్రబుద్ధులు ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులతో చేతులు కలిపి అట్టి స్మశాన భూమిలో ఉన్నటువంటి సమాధులను.. భూస్థాపితం చేసినటువంటి బొందలను పూర్తిగా తొలగించి ప్రతి సంవత్సరం వేట కొంచెం చొప్పున కలుపుకోవడం జరిగిందని వారన్నారు అలా అంతటీ తో ఆగకుండా 1960 నుంచి 2014 వరకు స్మశాన భూమిని దళితుల కుల పెద్ద అయినటువంటి దర్శ లింగయ్య పేరు మీదనే రెవెన్యూ రికార్డులోకి వస్తుంది ఆ తర్వాత 2018 వ సంవత్సరంలో సాదా బైనమ లో ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రికార్డులో కుల పెద్ద పేరు దర్శ లింగయ్య పేరును మార్చి అతని పేరు ఎక్కించుకోవడం జరిగిందన్నారు ఆయన తర్వాత ఆయన కుమారుడు ప్రస్తుతం రికార్డ్లో కొనసాగుతున్నాడని వారు అన్నారు ఇలా రికార్డులో పేరు మారిన తర్వాత ఏకంగా స్మశాన భూమిలో ఉన్న సమాధులను తొలగించి అట్టి భూమిని చదును చేసి పూర్తి స్థాయిలో సేద్యం భూమిగా మార్చుకోవటం జరిగిందన్నారు అలా మార్చిన తర్వాత ఖమ్మం పట్టణానికి చెందిన వ్యక్తికి అట్టి భూమిని అమ్మకోవటం ఫెన్సింగ్ వేయటం జరిగిందన్నారు కొనుగోలు చేసిన వ్యక్తి ఆ భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేసుకొని పూర్తిస్థాయిలో స్వాధీనంలో ఉంచుకున్నాడు దళితులు ఇదేంటి మా దళిత స్మశానాన్ని ఆక్రమించుకున్నావ్ అని అడిగితే ఇది నా భూమి ఇది నేను కొనుగోలు చేసుకున్నానని ఎట్టి పరిస్థితుల్లో మీరు నా జోలికి వస్తే ఉపేక్షించేది లేదని మీరు చేసేది ఉంటే చేసుకొండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం దళితుల్లో ఎవరైనా చనిపోతే ఖననం చేయాలంటే కష్టాల కడలిలో కన్నీళ్లే మిగులుతున్నాయని ఎక్కడ ఖననం చేయాలో అంతుపట్టని సమస్యగా మారిందని.. ఏమీ గత్యంతరం లేక రోడ్డుపక్కనే ఖననం చేసి చేతులు దులుపుకోవడం జరుగుతుందన్నారు ఇట్టి సమస్యను ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లి మొరపెట్టిన గాని కనీసం పట్టించుకున్న పాపనపోలేదన్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఆక్రమణదారుల చేతులో నుంచి దళితుల స్మశాన భూమిని దళితులకే కేటాయించి న్యాయం చేయలని దళితవాసుల ముక్తకంఠంతో కోరుతున్నారు.



### విచారించి చర్యలు తీసుకుంటా..

### - తాసిల్దార్ టీ.కరుణాకర్ రెడ్డి

దశాబ్దాల తరబడి ఉన్నటువంటి దళితుల స్మశాన భూమి కబ్జాకు గురైందని తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డిని వార్త వివరణ కోరగా ఇట్టి విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి అట్టి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ టీ.కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# వంగవీటి మోహన్ రంగ సేవలు భావితరాలకు ఆదర్శం

- రంగాకు రాధాకృష్ణ జన్మించడం అదృష్టం
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



***తల్లాడ, ఆగస్టు 17, ప్రభాతవార్త :*** మూడున్నర దశబ్దాల క్రితం రంగ చనిపోయిన ఇప్పటికీ రంగ సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని కాపు సంఘం నేత దివంగత వంగవీటి మోహన్‌రంగ తనయుడు వంగవీటి రాధా కృష్ణ కొనియాడారు. ఆదివారం మండల పరిధిలోని రామచంద్రాపురం వంగవీటి మోహన్‌రంగ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ రంగ ఎమ్మెల్యేగా గెలిచి మూడున్నర సంవత్సరాలు కొనసాగగా కేవలం కాపుల సమస్యలతో పాటు బడుగు, బలహీన వర్గాల కోసం ఉద్యమాలు చేస్తూ 35 సంవత్సరాల క్రితం చనిపోగా ఆయన చేసిన సేవలు, త్యాగాలను ఆనాడు పుట్టనివారు కూడా నేడు గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారంటే రంగ సేవలు, త్యాగాలను నేటి పాలకులు భావితరాలకు అందేలా ముందుకు తీసుకువెళ్ళాలని కోరారు. జిల్లాకు, రాష్ట్రానికి సరిహద్దులుంటాయి కాని రంగ విషయంలో రెండు రాష్ట్రాల ప్రజలు చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదని కొనియాడారు. రాధాకృష్ణ జన్మించడం అదృష్టం అని, రంగ అడుగుజాడల్లో పనిచేసి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేసిన నరసింహారావుని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా కల్లూరు నుండి రాధాకు జనసేన, కాంగ్రెస్, మున్నూరు కాపు కార్యకర్తలు స్వాగతం పలుకుతూ రామచంద్రాపురానికి తీసుకువచ్చారు.

### చరిత్రలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి మోహన్‌రంగ..

### - ఎమ్మెల్యే రాగమయి...



దివంగత వంగవీటి మోహన్‌రంగ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కొనియాడారు. తాను మెడిసిన్ చదువుకునే సమయంలో రంగ హత్యకు గురైన వార్త తెలిసిందని, అప్పటికే బడుగు, బలహీన వర్గాలతో పాటు ఆటో కార్మికులకు అండగా నిలిచిన రంగ విజయవాడ బెబ్బులిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఎంతో చరిత్ర కలిగిన రంగ వారసుడిగా

### ఘన సన్మానం...

విగ్రహం ప్రారంభించడం కోసం విచ్చేసిన వంగవీటి రాధాకృష్ణ కు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను నిర్వాహకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు రాధాకృష్ణకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నంబూరి శ్రీనివాసరావు, చందు జనార్ధన్, ఎడవల్లి కృష్ణ, కట్లా రంగారావు, ఆర్‌కె. బండారి, ఎర్రి నరసింహారావు, తోట సుజలారాణి, ఆకుల గాంధి, గోవిందు శ్రీను, దీవెల కృష్ణయ్య, దాలంశెట్టి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కటికి కిరణ్, ఎర్రి కృష్ణారావు, భుక్యా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 17 :**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీవైస్ చైర్మన్ కామ్రేడ్ బొల్లోజు అయోధ్యాచారి కుటుంబ సభ్యులను ఆదివారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. తొలుత ఆయన అయోధ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ముువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ శివసైదులు, మండల, పట్టణ సీపీఐ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.